ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 08, సెప్టెంబర్ 2023 16 పేజీలు



## మనోహరంగా శ్రీమద్భాగవత అష్టమ సప్తాహమహోత్సవాలు

### నేత్రానందపర్వంగా శ్రీకృష్ణావతారోత్సవం, ఉంజల్ సేవ



16వ పేజీలో...

## ఖాకీల ఆంక్షలు బేఖాతర్

### గోమాతల తరలింపులో బరితెగించిన నీచులు



2 లో..

అనుమతి పత్రాలు లేకుంటే కేసు నమోదంటున్న పోలీసులు

ఎస్‌పీసీఏ కమిటీ జిల్లాలో ఉందా ..?

గోమాత రవాణాను అడ్డుకోవాల్సిన రోడ్డు రవాణా శాఖ అధికారులు ఎక్కడా ..?

పోషించే శక్తి లేదు మహాప్రభో అంటున్న అన్నపూర్ణ గోశాల

భద్రాచలం, ప్రభాతవార్త :

గోమాతలను కబేళాలకు అక్రమంగా రవాణా చేస్తున్నారని ఈ నెల 4వ తారీఖున ప్రభాతవార్త వెలుగులోకి తీసుకువచ్చిన తరువాత ఒక్కసారిగా ఇటు కొంత మంది అవినీతి అధికార యంత్రాంగం అటు గోమాతలను అమ్ముకుని సొమ్ము చేసుకునే కిరాతకులకు వెన్నులో వణుకు పుట్టుకొచ్చింది.రెండు రోజుల పాటు గోమాతల రవాణాను ఆపినట్లే ఆపి మరలా ముందుగా గేదెలను,దున్నలను తరలించడం మొదలు పెట్టారు. అయితే పోలీసు అధికారులు గేదెల,దున్నల విషయంలో చూసి చూడనట్లు విడిచి పెట్టడంతో గురువారం ఒక్కసారిగా ఈ అక్రమ వ్యాపారులు గోమాతలను అతిభారీ సంఖ్యలో భారీ వాహనాలలో తరలించడం ప్రారంభించారు.

## వైద్యం.. దయనీయం



రోగుల పాలిట యమకింకరులుగా ఆర్‌ఎంపీలు

జ్వరం ఏదైనా ఖరీదైన వైద్యం

టెస్టుల పేరుతో నిలువు దోపిడీ

ల్యాబ్ నిర్వహకులతో మిలాఖత్

పట్టింపులేని వైద్యశాఖ


పర్యవేక్షణ పూజ్యం

సీహెచ్‌సీ వైద్యశాలలో డెంటిస్ట్‌లచే వైద్య చికిత్స..?

చర్ల, ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతంలో నివసించే ప్రజలకు నేటికీ ప్రభుత్వం వైద్యం అందని ద్రాక్షలా మిగిలింది అనడంలో అతిశయోక్తి లేదు. రోగం వచ్చిందని వైద్యశాలకు వెళ్తే అక్కడ వైద్యుడు అందుబాటులో ఉండరు. దీంతో చేసేది ఏమీ లేకపోవడంతో గ్రామీణ వైద్యులను ఆశ్రయిం చాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వాలు ప్రజారోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రకటనలు ఇవ్వడమే తప్ప అవి ఏజెన్సీ ప్రజానీకానికి ఏ మాత్రం ఉపయోగపడటం లేదన్నది సుస్పష్టం. తెలంగాణ రాష్ట్రం వచ్చాక తమ బతుకులు మారతాయని ఆశించిన పల్లె జనానికి నేటికి సరైన వైద్య సదుపాయం లేక అవస్థలు పడుతున్నారు.

2వ పేజీలో...



కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద జాబితా

డబ్బు-విశ్వసనీయత-ప్రాధాన్య అంశాలు

జమిలి వార్తలతో జాబితా ఆలస్యం

## పేటకు.. ముగ్గురి పేర్లు

అశ్వారావుపేట-ప్రభాతవార్త

అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక పూర్వపు మధుబాబు హర్రర్ నవలా కథని తలపిస్తున్నది. ఆశావహులధికమవడం తో., ఎవరికి వారు తమ ప్రచారాన్ని ముమ్మరంగా సాగిస్తున్నారు. టికెట్‌కి దరఖాస్తు చేసిన వారంతా శక్తివంచన లేకుండా, రకరకాల కార్యక్రమాలతో ప్రజల్లో తిరిగేస్తున్నారు. వీరి అనుచర గణం చేసే హడావిడి అంతా ఇంతా కాదు. అభిమానుల కోలాహలం సహజ మేకదా. అధికార బిఆర్ఎస్ అభ్యర్థి ఖరారైపోయిన క్రమంలో, మెచ్చా నాగేశ్వరరావు తన పని తాను చేసుకు పోతున్నారు. ఈ పార్టీ క్యాడర్ కూడా రెట్టించిన ఉత్సాహంతో కదంతొక్కు తున్నది. కాంగ్రెస్‌కి ఇంకా క్యాండిడేట్ ఎంపిక కాకపోవడం మూలాన., దరఖాస్తు దారులంతా తిరుగుతున్నారు. ఐతే హస్తం కార్య కర్తలంతా రకరకాల ఊహా గానాలతో సతమత మవుతున్నారు. "ఫలానా వారికి టికెట్ వచ్చేసిందట" అంటూ గంటకో పుకారు లేస్తుం డటంతో వారి వారి



## సింగరేణి ఉద్యోగుల మెడికల్ అటెండెన్స్ బుక్ డిజిటలైజేషన్‌పై జీఎం సమీక్ష

16వ పేజీలో...

## పొంగులేటి తమ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు ప్రచారం చేసుకోవాలి

-మంత్రి అజయ్‌పై అభియోగాలు ప్రచారం చేయడం కాదు

-ఉమ్మడి జిల్లాలో 10కి 10 సీట్లు గెలుస్తాం అనడం హాస్యాస్పదం

-బీఆర్ఎస్ పార్టీ నేతలు

9వ పేజీలో...



16వ పేజీలో...

## మణుగూరులో పర్యటించిన రైల్వే ప్రిన్సిపల్ ఈడీ

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో రైలే ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ టీటీ(ఎం) రాజేష్ పథక్ గురువారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలు పీకేఓసీ-4, కేసీహెచ్‌పీలను సందర్శించి రైల్వేవేగన్ కోల్ ట్రాన్స్‌పోర్టు, కోల్ బెల్ట్‌సిస్టమ్ బంకర్‌లో కోల్ పడడం, కోల్ సరఫరా వట్టి ప్రక్రీయలను పరిశీలించారు. అనంతరం కోల్ నాణ్యతకు పాటిస్తున్న పద్ధతులు, బీటీపీఎస్ రైల్వే లైన్ నిర్మాణ పనుల ప్రగతిపై చర్చించారు.

# ఖాకీల ఆంక్షలు బేఖాతర్

ఇప్పటికే భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్ నిర్దిష్ట ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తున్న భద్రాచలం పోలీసు శాఖతో పాటు సరిహద్దుల్లో ఉన్న ఎటపాక పోలీసులు సైతం గోమాతల తరలింపు వాహనాలను పట్టుకుని ఎటువంటి రవాణా అనుమతి పత్రాలు లేకపోవడంతో కేసు నమోదు చేసి పాల్వంచలోని అన్నపూర్ణ గోశాలకు తరలించారు. భారతదేశంలో హిందువుల ఆరాధ్యదైవంగా భావించే గోమాతలను కబేలాలకు తరలించి అక్రమ దనార్జనకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గోపరిరక్షణ సమితి సభ్యులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

**-పోలీసు ఆంక్షలను సైతం లెక్కచేయని ప్రబుద్ధులు**

భద్రాచలం ఏఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు ఎన్ని ఆంక్షలు విధించినా అక్రమ ఇసుక, గోమాతల తరలింపులు ఆగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉదాహరణకు గురువారం చర్ల నుండి భద్రాచలం మీదుగా టీఎస్28 టీ6668 నెంబర్ గల టాటా ఏసీ ఆటోలో నాలుగు గోమాతలను, అదేప్రాంతం నుండి ఏపీ20 టీసీ 4427 అనే నెంబర్ గల బొలెరో వాహనంలో మూడు ఎద్దులను భద్రాచలం చెక్‌పోస్టు వద్ద భద్రాచలం పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేసి పాల్వంచలోని అన్నపూర్ణ గోశాలకు తరలించారు. అదేవిధంగా టీఎస్ 28టీఏ 2046 నెంబర్ గల అశోక్ లైల్యాండ్‌లో 5 గేదెలను, టీఎస్ 28టీ 8456 అనే నెంబర్ గల టాటా ఏసీలో ఆరు గోవులను తరలిస్తుం డగా ఎటపాక వద్ద పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసి వీటిని కూడా పాల్వంచలోని అన్నపూర్ణ గోశాల లకు తరలించారు. ఒక పక్కన పోలీసులు గోవుల తరలింపులో వాహనాలను పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నా వారి ఆంక్షలను సైతం లెక్కచేయకుండా బరితెగించి గోమాతల రవాణా కొనసాగిస్తున్నారంటే దీని వెనుక ఒక మాఫియా ముఠా పనిచేస్తుందని పలు అనుమానాలకు తావిస్తుంది. ఏదేమైనా మరింత కఠినమైన చర్యలు తీసుకుంటే తప్ప గోవుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయలేమని గోవుల ప్రేమికులు పేర్కొంటున్నారు.

**-ఎస్పీసీఏ కమిటీ జిల్లాలో ఉందా ..?**

భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో గోసంరక్షణ పరిరక్షణ సమితి పనిచేస్తుందా అనే ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. సాక్షాత్తు ఈ కమిటీ ఎస్పీసీఏ కమిటీకు జిల్లా కలెక్టర్ చైర్మన్, ప్రెసిడెంట్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జిల్లా పరిషత్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ఉపాధ్యక్షులుగాను, జిల్లా పశుశాఖ అధికారి సెక్రటరీతో పాటు జిల్లా అటవీ శాఖ, రవాణా, వాణిజ్య,వ్యాపార, జిల్లా పంచాయతీ, మున్సిపల్, సామాచార శాఖ, విద్యా శాఖ అధికారులు, పాల్వంచ గోశాల నిర్వాహకులు ఆంజనేయశర్మ, భద్రాచలం ఉదయ్‌కుమార్, మణుగూరు చంద్రశేఖర్, ఇల్లందు సతీష్ వంటి 19 మంది సభ్యులతో ఏర్పాటు చేసిన గో పరిరక్షణ సమితి ఏ మేరకు పనిచేస్తుందని ధార్మిక సంఘాలు, జంతు ప్రేమికులు ప్రశ్నిస్తున్నాయి. వేలాది గోవులు కబేలాలకు తరలిపోతుంటే జిల్లా ముఖ్య అధికారులు ఎవ్వరూ అడ్డుకున్న దాఖలాలు కానీ, కేసులు నమోదు చేస్తున్న దాఖలాలు కనిపించడం లేదని జంతుప్రేమికులు ఆరోపిస్తున్నారు. ప్రైవేటు వ్యక్తులు మాత్రమే జంతువుల రక్షణ కొరకు పనిచేస్తున్నట్లు కనిపిస్తున్నారే తప్పా ఎక్కడ జంతువులపై దాడులు జరిగినా, హింసించినా చర్యలు తీసుకున్న సందర్భాలు కనిపించడం లేదని వాపోతున్నారు. మూగజీవాల పరిరక్షణకు జిల్లా అధికార యంత్రాంగం కఠిన నిబంధనలను అమలు చేసి గో తరలింపు ప్రక్రియలను అడ్డుకోవాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

**-గోమాత రవాణాను అడ్డుకోవాల్సిన రోడ్డు రవాణా శాఖ అధికారులు ఎక్కడా ..?**

జంతువుల రవాణా, వస్తువుల రవాణా, పంటల రవాణా, మనుషుల రవాణా మొదలగు వాటికి సంబంధించి అనేక నియమ నిబంధనలు కలిగి ఉండగా వీటిని పరిరక్షించాల్సిన రవాణా శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారు. భద్రాచలం మీదుగా వేలాది గోవులు తరలిపోతున్నా అడపా తడపా పోలీసు శాఖ మాత్రమే కేసులు నమోదు చేస్తుంది తప్పా .. ఒక్క కేసు అయినా రవాణా శాఖ నమోదు చేసిన దాఖలాలు లేవని జంతు ప్రేమికులు ఆరోపిస్తున్నారు. గోవులను తరలించాలంటే అనేక నిబంధనలు ప్రభుత్వం విధించింది. ఉదాహరణకు గోవులను ఒక వాహనంలోనికి ఎక్కించేటప్పుడు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా నిచ్చెనలాంటి ర్యాంపును ఏర్పాటు చేయాలి, గోవులకు ఎక్కడ నుండి ఎక్కడ వరకు తరలిస్తున్నారో దానికి సరిపడా గ్రాసం, నీటి వసతి వాహనం నందే ఏర్పాటు చేయాలని, అదేవిధంగా తరలించే జంతువులు ఆరోగ్యంపై పశువైద్యాధికారి ఇచ్చిన నమోదు పత్రం ఉండాలి, ఇటువంటి అనేక నిబంధనలు కలిగి ఉన్నా ఏ ఒక్క రోజు రవాణా శాఖ అధికారులు జంతువుల తరలింపుపై వాహనాలను తనిఖీ చేసి చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఎప్పుడు చూసినా వాహనాలకు లైసెన్స్ ఉందా, ట్యాక్స్ కట్టారా .. ఇన్సూరెన్స్ వంటి నిబంధనలే తప్పా .. ప్రైవేటు వాహనాల్లో పరిమితికి మించి మనుషులను, పశువులను ఎక్కించి ప్రయాణిస్తున్న పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఏది ఏమైనా సాక్షాత్తు జిల్లా రవాణా శాఖ అధికారి సభ్యులుగా కలిగి ఉన్న ఎస్పీసీఏ నిబంధనలను భద్రాచలం,పాల్వంచ రవాణా శాఖ అధికారులు తుంగలో తొక్కినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**-పోషించే శక్తి లేదు మహాప్రభో అంటున్న అన్నపూర్ణ గోశాల**

జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి అక్రమంగా తరలిస్తున్న గోవులను పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేసి పాల్వంచలోని అన్నపూర్ణ గోశాలకు తరలిస్తున్నారు. అయితే వందలాదిగా వస్తున్న గోవులను స్వాధీనం చేసుకుంటున్న గోశాల నిర్వాహకులు ఆంజనేయశర్మ ప్రభాతవార్తతో తన ఆవేదనను వెల్లబుచ్చుకున్నారు. వందలాదిగా వస్తున్న గోవులకు పోషణ కష్టతరంగా మారిందని, ఒకవైపు గోవుల పరిస్థితి చూస్తుంటే హృదయం తరించుకుపోతుందని, కానీ వాటికి పశుగ్రాసం ఏర్పాటు చేయాలంటే తలకు మించిన భారం అవుతుందని, దాతలు సహృదయంతో సహాయసహకారాలు అందిస్తే మరింత సేవ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు. అదేవిధంగా పరిమితికి మించి గోవులు వస్తున్నాయని, వీటిని ఉన్నతాధికారుల అనుమతితో పోషించుకోవడానికి జంతు ప్రేమికులు కానీ, రైతులు కానీ ముందుకు వస్తే పూర్తి సమాచారం తీసుకుని ఇవ్వడానికి సిద్ధమని తెలియజేశారు.

# పేటకు ముగ్గురి పేర్లు ?

అనుచరగణమంతా అయోమయంలో అవస్థలు పడుతున్నది. ఈసంఘటనలో వారి తలలు పగిలిపోతున్నాయి. ఏ ప్రాంతంలో చూసినా గందరగోళం కాంగ్రెస్ క్యాడర్‌కి వెర్రి పుట్టిస్తున్నది. ఐతే ఇక్కడ అందరూ గమనించాల్సిన అంశం ఒకటున్నది. ఎవరైతే ఈ టిక్కెట్ల విషయంలో పుకార్లు పుట్టిస్తున్నారో, అసలు వారికెవ్వరికీ కూడా పార్టీ అత్యున్నత స్థాయినుంచి ఎలాంటి సమాచారం అందే అవకాశం ఉండదు. ఒకవేళ నిజంగానే అభ్యర్థి ఎంపిక జరిగితే దాన్ని అధికారికంగానే బయటకు విడుదల చేస్తారు తప్ప., ఎల్లయ్యకో పుల్లయ్యకో ముందుగా చెవిలో వేసే ఛాన్స్ ఎలా ఉంటుంది. అందువల్ల ఎవరు చెప్పినా, ఎవరికి వస్తుందని చెప్పినా అదంతా కేవలం ట్రాష్ మాత్రమే. కార్యకర్తలు ముందుగా ఈ విషయాన్ని గ్రహించాలి. ప్రభాతవార్తకందిన ఇంకో విశ్వసనీయ సమాచారం ఏమంటే., అధిష్టానానికి ముగ్గురి పేర్లు పరిశీలనకు చేరినట్లు తెలిసింది. ఇందులో ఒక మహిళ ఉన్నారట. తక్కిమా ఇద్దరూ రాజకీయాల్లో చాలాకాలంగా పనిచేస్తున్నవారే. ఐతే ఇక్కడ కీలకమైన అంశం ఉన్నట్లు చెబుతున్నారు. విశ్వసనీయత, పార్టీలో సుదీర్ఘసేవలు, ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కోగలిగే ఆర్థిక స్థోమత, రేపొద్దున్న ఒకవేళ బీఆర్ఎస్ ప్రభుత్వ స్థాపనకు ఒకరిద్దరు ఎంఎల్ఏ లే తక్కువైన పరిస్థితే ఏర్పడితే, అందరికన్నా ముందుగా., కెసిఆర్ అడక్కముందే., సార్ ఇక్కడ నేనున్నాను.,అనకుండా నిజాయితీగా ఉండేదెవరు ? అనే మూడు అంశాల ద్వారా అధిష్ఠానం టికెట్ కేటాయిస్తుందని కొందరు కీలక వ్యక్తుల ద్వారా తెలిసింది. ఈ ప్రాతిపదికన విశ్లేషిస్తే ఆ మహిళా నాయకురాలే ముందువరుసలో ఉంటారని అంటున్నారు. ఎందుకంటే ఇక్కడ పార్టీని నమ్ముకుని పనిచేస్తున్నవారు ఆ మహిళే. కాకపోతే డబ్బు విషయం ఏమిటనే మీమాంశ ఎదురవుతున్నదని ధృవపడని వార్తల ద్వారా వెల్లడవుతున్నది. ఇక్కడికి వచ్చేసరికి ఆర్థిక వెన్నుదన్నుల ప్రాధాన్యత అనివార్యమవుతుందేమో కూడా. రాష్ట్రస్థాయిలో సిఎల్పి నాయకులు భట్టి.విక్రమార్క, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు స్క్రీనింగ్‌లో ఉండగా, ఢిల్లీకి చేరాక అక్కడ కెసి.వేణుగోపాల్, సునీల్‌కనుగోలు, ఉత్తమ్ పరిశీలకులుగా వ్యవహరిస్తారు. అందువల్ల ఏదీకూడా ఇక్కడ అడ్డగోలుగా జరగదని ద్వితీయశ్రేణి నాయకులు చెబుతున్నారు. మధ్యలో జమిలీ ఎన్నికల వార్తల నేపథ్యంలో జాబితా ప్రకటన మరింత ఆలస్యమవుతుందట. కాబట్టి మధుబాబు సస్పెన్స్ థ్రిల్లర్ కొన్నాళ్ళు తప్పదు.

# వైద్యం.. దయనీయం..

(మొదటి పేజీ తరువాయి..)

**-గ్రామీణ వైద్యులే దిక్కు**

రోగం వచ్చిందని గ్రామీణ వైద్యుల దగ్గరకు వెళ్తే రోగం ఒక్కటైతే మందు బిల్ల మరోటి ఇస్తూ రోగుల పాలిట యమకింకరులుగా మారారు. కొందరు గ్రామీణ వైద్యులు తీరా వైద్యం వికటించి రోగి ప్రాణాలు మీదకు రావడంతో హుటాహుటిన ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లాల్సింది రోగులకు సూచనలు ఇస్తున్నారు. ఇదేమని అడిగితే రోగం ముదిరిన తరువాత తమ దగ్గరకు వస్తే మీమేం చేస్తామని అంటున్నారని కొందరు రోగులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళే అక్కడ సరైన సమయంలో డాక్టర్స్ అందుబాటులో లేకపోవడంతో గ్రామీణ వైద్యులను ఆశ్రయిస్తే పరిస్థితి ఇలా తయారైందని రోగులు గగ్గోలు పెడుతున్నారు. రోజురోజుకు ఏజెన్సీ ప్రాంతంలో గ్రామీణ వైద్యులు ఆగడాలు శృతిమించుతున్న సంబంధిత వైద్యశాఖ వీరి పట్ల ఉదాశీనతంగా వ్యవహరించడం పట్ల లోపాయికార ఒప్పందాలు ఉన్నాయని విమర్శలు బహిరంగంగా వ్యక్తమవుతున్నాయి.

**-జ్వరం ఏదైనా ఖరీదైన వైద్యం ..**

రోగం వచ్చిందని గ్రామీణ వైద్యులను సంప్రదిస్తే తప్పని సరిగా టెస్టులు చేయించుకోవాలని ప్రస్తుతం డెంగ్యూ జ్వరాలు వైరల్ ఫీవర్స్ అధికంగా ఉన్నాయని డెంగీ టెస్టు తప్పనిసరిగా చేయించాలని సూచిస్తున్నారు. తీరా టెస్టులు చేయించాక వైరల్ ఫీవర్స్ అని కొందరు డెంగీ అని కొందరు వైద్య చికిత్సలు నిర్వహిస్తున్నారు. రెండు, మూడు రోజులు తమ దగ్గర ఉంచుకొని చికిత్సలు చేసినా ఫలితం లేకపోవడంతో ప్రైవేటు వైద్యుల దగ్గరకు వెళ్ళాల్సిందిగా సూచనలు చేస్తున్నారు. ఇదే మని అడిగితే రోగం ముదిరిన తరువాత తమ దగ్గరకు వస్తే ఎలా అని ఎదురుదడికి దిగుతున్నారు. చేసేది ఏమీ లేక ఇంట్లో ఉన్న గొడ్డుమీద సామాగ్రిని అమ్ముకుని పట్టణ ప్రాంతంలోని వైద్యశాలలకు పరుగులు పెడుతున్నారు. అయితే ఇక్కడ ఇంకో విషయం స్పష్టంగా చెప్పాలని, గ్రామీణ వైద్యులు కొందరు పట్టణ ప్రాంతంలోని ప్రైవేటు వైద్యులతో ముందస్తుగా చేసుకున్న ఒప్పందం మేరకు తమ దగ్గరకు వచ్చే రోగులకు వాళ్ళ దగ్గరకు పంపుతూ కమీషన్ ఆర్ఎంపీలుగా కూడా అవతారం ఎత్తుతున్నారు. ఇక్కడ రోగుల నుండి చికిత్సలు టెస్టులు రూపంలో వసూలు చేసిందే కాకుండా పట్టణ ప్రాంతంలోని వైద్యశాల ద్వారా రోగుల నుండి పైసలు వసూలు చేస్తూ నయా వసూళ్ళ రాజాలు మారారు. గ్రామీణ వైద్యులు వీరి దందా కార్పొరేట్ హస్పిటల్‌కు ఏ మాత్రం తీసిపోని విధంగా తయారైంది.

**-కాసులు కురిపిస్తున్న ల్యాబ్ సెంటర్**

ఏజెన్సీలో నిర్వహిస్తున్న ల్యాబ్ సెంటర్‌లు కాసులు కురిపిస్తున్నాయి. గ్రామీణ వైద్యులతో ముందుగానే చేసుకున్న ఒప్పందం ప్రకారం తలా పాపం తిలా పిరికెడు అన్న సమేతకు ఏ మాత్రం తీసిపోని విదంగా గ్రామీణ వైద్యులు ల్యాబ్ సెంటర్‌ల నిర్వాహకుల మధ్య ముందస్తు ఒప్పందాలు ఉన్నాయి. జ్వరం వచ్చిందని గ్రామీణ వైద్యుడిని సంప్రదిస్తే డెంగీ, మలేరియా, టైఫాయిడ్, సిబీపీ వంటి టెస్టులు రాస్తున్నారు. ఒక్కో టెస్టుకు ఒక్కో రేటు కేటాయించారు. ఉదాహరణకు డెంగీ టెస్టు రూ.1200 రోగి నుండి వసూలు చేస్తున్నారు. ఇందులో రూ.600 ల్యాబ్ నిర్వాహకుడికి, మరో రూ.600లు గ్రామీణ వైద్యుడు తీసుకుంటున్నారు. ఎటువంటి టెస్టులైనా సరే నీకు సగం .. నాకు సగం అన్న నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తున్నారు.

**-మంచం పట్టిన పల్లెలు**

మండలంలో గ్రామీణ ప్రాంత ప్రజలు మంచానికే పరిమితం అవుతున్నారు. వాతావరణంలో వచ్చిన మార్పులతో పాటు ఇటీవల వచ్చిన గోదావరి వరదల కారణంగా ఎక్కడ చూసిన ప్రజలు అనారోగ్యంతో పాలవుతున్నారు. ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షలా మారడంతో ఇదే అదునుగా భావించిన గ్రామీణ వైద్యశాల ఆగడాలకు అంతే లేకుండా పోతుంది. ఇంత జరుగుతున్న వైద్యశాఖ నిమ్మకునీరెత్తినట్లు ప్రదర్శచడంతో ప్రజలకు ప్రభుత్వం వైద్యం, నమ్మకం లేకుండా పోతుంది. ప్రతికల్లో వార్తలు వచ్చినప్పుడు హడావుడిగా అరకొర వైద్యశిభిరాలు ఏర్పాటు చేసి పేపర్లలో వార్తలు రాయించుకుని అట్టి క్లిప్పింగులను ఉన్నతాధికారులకు పంపించి మమా అనిపిస్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

**-అందుబాటులోని ప్రభుత్వ వైద్యం**

చర్ల మండలంలో పేరుకు మూడు వైద్యశాలలు ఉన్న అవి ఏ మాత్రం ప్రజలకు అందుబాటులో ఉండటం లేదు. సత్యనారాయణ పురంలోని 24 గంటల వైద్యశాల కొయ్యూరులోని ప్రాథమిక వైద్యశాలలు ఉన్నాయి. అక్కడ సరైన మందులు, టెస్టులు అందుబాటులో లేవని రోగులు ఆరోపిస్తున్నారు. వైద్యులు సైతం అందుబాటులో ఉండటంలేని వైద్యం కోసం వచ్చే రోగులను భద్రాచలం వైద్యశాలకు సిఫార్సు చేస్తున్నట్లు సమాచారం. చర్లలో పేరుకే సిహెచ్‌సి(కమ్యూనిటీ హెల్త్ సెంటర్) ఉన్న అక్కడ వైద్యులు లేరు. పేరుకు అక్కడ ఇద్దరు వైద్యులు ఉన్నట్లు అధికారికంగా చూపిస్తున్న ఉన్న ఇద్దరు వైద్యులు సైతం వంటి డాక్టర్స్ కావడం విశేషం. వంటి డాక్టర్స్‌ను నియమించి చేతులు దులుపుకున్నారు. వైద్యశాఖ ఉన్నతాధికారులు మరో ఇద్దరు స్టాఫ్ నర్సులు ఉన్నప్పటికీ వారు సైతం డాక్టర్ లేరని మందులు లేవని రోగులకు సూచిస్తున్నారు. దీంతో చేసేది ఏమిలేక ప్రైవేటు వైద్యశాలలను గ్రామీణ వైద్యులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది.

**-పరిమితికి మించి వైద్యం**

గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్సలు నిర్వహించాలని వైద్యశాఖ అధికారులు చెప్తున్నా వీరు మాత్రం తమ పరిధికి మించి వైద్య చికిత్సలు నిర్వహిస్తున్నారు. ఎంతో కష్టపడి వైద్య విద్యచేపట్టి ఐదేళ్ల తర్వాత పట్టా పుచ్చుకున్న డాక్టర్ కూడా వీరి ముందు దిగదుడుపే. గుట్టుచప్పుడు కాకుండా అభార్షన్ చేస్తారు. డెంగ్యూ, మలేరియా, టైఫైడ్ వంటి ప్రాణాంతకమైన వ్యాధులకు చికిత్సలు నిర్వహిస్తున్న వైద్యశాఖ ఉన్నతాధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ఏజెన్సీ ప్రజానీకంలో ఉత్పన్నమవుతున్న ప్రశ్న. పత్రికలో వార్తలు వచ్చినప్పుడు హడావుడిగా దాడులు నిర్వహించి ఆపై వారితో లోపాయికార ఒప్పందాలు చేసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇకనైన వైద్య శాఖ ఉన్నతాధికారులు గ్రామీణ ప్రాంతాలలో హెచ్చు మీరుతున్న ఆర్ఎంపిల ఆగడాలకు అడ్డుకట్ట వేసి ప్రజా ఆరోగ్యం పట్ల ప్రత్యేక చొరవతీసుకొని ప్రజల ప్రాణా లను కాపాడాల్సిందిగా గ్రామీణ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

**-పరిమితికి మించి వైద్యం చేస్తే చర్యలు తప్పవు: డిఎం అండ్ హెచ్‌ఓ శిరీషా**

గ్రామీణ వైద్యులు పరిమితికి మించి వైద్యం చేస్తే చర్యలు తప్పవని గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్సలు మాత్రమే చెయ్యాలని, అలా కాదని నిభందనలు అత్రికమించిన వారిపై శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని డిఎం అండ్ హెచ్‌ఓ శిరీషా అన్నారు. ఇప్పటికే ఈ విషయం తన దృష్టికి వచ్చిందన్నారు.

# రైలుకింద పడి వ్యక్తి ఆత్మహత్య

మధిర,సెప్టెంబర్7(ప్రభాతవార్త)

మధిర రైల్వే జిఆర్‌పి పరిధిలోని మధిర-మోటమర్రి స్టేషన్ల మధ్య గురువారం తెల్లవారుజామున దిగువలైన్‌పై వెళ్తున్న గూడ్స్ రైలు కిందపడి మధిర పట్టణం చెరుకుమల్లివారివీధికి చెందిన గూడెల్లి వెంకటనరసయ్య (30)అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈమేరకు సమాచారం తెలుసుకున్న జిఆర్‌పి మధిర స్టేషన్ హెచ్‌సి



ఎస్.వేణుగోపాల్‌రెడ్డి సంఘటనాస్థలానికి వెళ్ళి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని మధిర సిహెచ్‌సికి తరలించారు. తొలుత గుర్తుతెలియని వ్యక్తిగా భావించిన పోలీసులకు కుటుంబసభ్యులు గుర్తించడం జరిగినట్లు ఆయన తెలిపారు. ఇతను ప్రయివేటు ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తుంటాడని, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని తెలిసింది. కేసును ఖమ్మం జిఆర్‌పి ఎస్ఐ నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సి తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు.

## ఏటీఎంల నుంచి డబ్బులు దోచుకుంటున్న ముఠా సభ్యులు అరెస్ట్

### -ఖమ్మం వన్ టౌన్ సీఐ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

జిల్లాలో ఏటీఎంల నుంచి డబ్బులు కొల్లగొడుతున్న ఓ ముఠాను ఖమ్మం వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఖమ్మం వన్ టౌన్ సిఐ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ముగ్గరు ముఠాసభ్యులను ఖమ్మం వన్ టౌన్, సిసిఎస్ పోలీసులు బుధవారం పట్టుకున్నారు. వారు హర్యానా రాష్ట్రం తహశీల్ మేవు జిల్లాకు చెందిన వారిస్ 28 సంవత్సరాలు, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం హామీర్ పూర్ తాసీల్‌కు చెందిన నిషాద్ రాధేశ్యామ్ 30 సంవత్సరాలు, నిషాద్ సంజయ్‌లుగా గుర్తించారు. ఈ ముఠా సభ్యులు ఏటీఎంల నుంచి డబ్బులు దోచుకున్నట్లు పోలీసుల విచారణలో తెలిసిందని తెలిపారు. నగరంలోని ప్రైవేటు బ్యాంక్ ఏటీఎంలో డబ్బు కాజేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైందని తెలిపారు. ఈ ముఠా సభ్యులు హరియాణా రాష్ట్రం తహశీల్ మేవ్ జిల్లా పిప్రోలి గ్రామం, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, బట్‌పుర్తండా జలాలా, కురారా ఠానా గ్రామం, భామిలి పోస్ట్, హమీర్‌పూర్ తాసిల్ ప్రాంతాలకు చెందిన వ్యక్తుల ద్వారా బ్యాంక్ ఖాతాలు ప్రారంభించి వారి ఒక్కొక్కరి ఖాతాలలో ముప్పై నుండి నలబై వేల వరకు డబ్బు జామ చేస్తారు. వారి ఏటిఎం



కార్డులు తీసుకుంటారు. ఇలా ఏటీఎం కార్డులు తీసుకుని చోరీలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ ముఠా సభ్యులు జట్టుగా ఏర్పడి ఒకరు ఏటీఎం లోపలకు వెళ్లి యధావిధిగా డబ్బులు డ్రా చేస్తారు. డబ్బులు ఏటీఎం మిషన్ నుండి కొద్ది పాటి కనిపించే వరకు బయటకు వస్తున్న క్యాష్‌ను చేయి అడ్డుపెట్టి నిలిపేస్తారు. రెండు సార్లు బిప్ శబ్దం రాగనే డబ్బులు తీసుకుంటారు. ఇలా చేయడం వల్ల యంత్రంలో నుంచి నగదు బయటికి వస్తుందే కానీ, సంబంధిత ఖాతాదారుడి ఖాతాలో మాత్రం లావాదేవీలు విఫలం అయిందని రిసెప్ట్ వస్తుంది. వెంటనే కస్టమర్ కేర్‌కు కాల్ చేసి విషయం చెబుతారు. 15 రోజుల్లో తిరిగి వారి ఖాతాలో నగదు జామ అవుతుంది. ఇలా వచ్చిన సొమ్మును ముఠా సభ్యులు వాటాగా పంచుకుంటారని పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం స్టేషన్ రోడ్డులో గల సంభాద్రి బ్యాంక్ ఏటిఎం వద్ద వలపన్ని పట్టుకున్నారు. వీరి నుంచి 34 ఏటీఎం కార్డులు, రూ.15వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## తాటి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల ర్యాలీ



అశ్వారావుపేట అర్బన్, ప్రభాతవార్త:

మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల కేంద్రం అశ్వారావుపేటలో గురువారం భారీ ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర మొదటి వార్షికోత్సవం పురష్కరించుకొని ఈ ర్యాలీ నిర్వహించినట్లు తాటి తెలిపారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. రాహుల్ గాంధీ చేసిన ఇంత పెద్ద యాత్ర దేశంలో ఏ ఒక్క నాయకుడు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో సుంకవల్లి వీరభద్రం, జేష్ట సత్యనారాయణ చౌదరి, దాసరి నాగేందర్, కోడూరి శ్రీను, రాంబాబు, పొట్టా రాజులు, హలావత్ శ్రీను, సోమేశ్వరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

లోకాలను ఏలే పిల్లనగ్రోవి ధారి నల్లనయ్య పుట్టిన రోజును వైష్ణవులు ముఖ్యంగా కృష్ణ భక్తులు శ్రీ కృష్ణ జన్మాష్టమిని ఘనంగా జరుపుకుంటారు. గురువారం మండలంలోని అన్ని ఆలయాలలో, మరియు యాదవుల ఆధ్వర్యంలో జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రసిద్ధ వైష్ణవ క్షేత్రం గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో వేణుగోపాలుని నిజాభిషేకములు, సుదర్శన హోమం, ఉట్లోత్సవం కార్యక్రమాలను భక్తిశ్రద్దలతో నిర్వహించారు.

## 11 నుంచి అంగన్‌వాడీల నిరవధిక సమ్మె



అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

అంగన్‌వాడీ టీచర్‌లు, మినీ అంగన్‌వాడీ టీచర్‌లు, ఆయాల సమస్యలపై ఈనెల 11వ తేదీ నుండి చేపడుతున్న నిరవధిక సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ పిలుపు నిచ్చారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ప్రభుత్వాలు గ్రాడ్యూటి చట్టాన్ని అమలు చేయడం లేదన్నారు. వారిపై పనిభారాలు పెంచి కనీస వేతనం చెల్లించడం లేదన్నారు. వారికి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాధ, విజయ, ఇందు తదితరులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు





అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త

అశ్వారావుపేటలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శ్రీ కృష్ణుని జయంతి వేడుక సందర్భంగా పట్టణంలోని శ్రీ వాసవికనక్య పరమేశ్వరి దేవాలయం, విఘ్నేశ్వర ఆలయం, శిరిడిసాయిబాల ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల్లో, వీధులలో ఉట్టి కొట్టే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాలల్లో చిన్నారులు గోపిక, కృష్ణుని వేషధారణలో అలరించారు.

## నేరాలు-దారుణాలు

### సిపిఎం నాయకురాలు రాంబాయమ్మ మృతి



నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:

బైరవునిపల్లి గ్రామంకు చెందిన సిపిఎం నాయకురాలు పెదపాక రాంబాయమ్మ (71) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలు పెదపాక రాంబాయమ్మకు భర్త, కుమారుడు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి మృతురాలు రాంబాయమ్మ మృతదేహంను సందర్శించి భౌతికకాయం పై ఎర్రజండా కప్పి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, శాఖ కార్యదర్శి పెదపాక భాస్కరరావు, నాయకులు పెదపాక మల్లేశ్వరరావు, పసుపులేటి నారాయణ, పెదపాక వెంకటేశ్వర్లు, పెదపాక నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:



నేలకొండపల్లి గ్రామం నందు జరిగిన రోడ్డు ప్రమాదంలో చెరువుమాధారం గ్రామంకు చెందిన రాతికింద సాయి (19) అనే యువకుడు మృతి చెందాడు. బుధవారం రాత్రి నేలకొండపల్లిలో ఎదురెదురుగా వేగంగా వస్తున్న రెండు మోటార్ సైకిళ్ళు బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు చెప్పారు. మృతి చెందిన సాయి మృతదేహం పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు ఖమ్మం హస్పిటల్ మార్చురీకి పంపారు.

### హెడ్ కానిస్టేబుల్ సైదీశ్వర రావు మృతి

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



అనారోగ్యతో మరణించిన 1990 బ్యాచ్‌కు చెందిన భద్రాద్రికొత్తగూడెం జిల్లా కొమరారం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సైదీశ్వర రావు మృతదేహాన్ని సందర్శించిన పోలీస్ అధికారులు, పోలీస్ అసోసియేషన్ తోటి సిబ్బంది శ్రద్ధాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్ధించారు. కుటుంబ సభ్యులను ఓదార్చరు. ఈ కార్యక్రమంలో పోలీస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### పేటలో అంతరాష్ట్ర పోలీస్ అధికారుల సమీక్ష సమావేశం



అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:

నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో గురువారం అంతరాష్ట్ర పోలీస్ అదికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎలక్షన్ కమీషన్, తెలంగాణ డిజిపి ఆదేశానుసారం పాల్వంచ డిఎస్పీ వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్‌పోస్టుల ఏర్పాటు, ఎలక్షన్ కమీషన్ ఇచ్చిన ఉత్తర్వులు, ఎన్నికలకు సంబంధించి పాటించాల్సిన విధి విధానాలపై చర్చించారు. సమన్వయ సహకారాలతో చేపట్టాల్సిన అంశాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం డిఎస్పీ ధనుంజయ్, నూజివీడు డిఎస్పీలు అశోక్ కుమార్, కల్లూరు ఎసిపి రామానుజం, స్థానిక సిఐ కరుణాకర్, పాల్వంచ సిఐ వినయ్‌కుమార్, సత్తుపల్లి సిఐ మోహన్‌బాబు, జీలుగుమిల్లి సిఐ వెంకటేశ్వరరావు, నూజివీడు సిఐ అనకాబాబు, స్థానిక ఎక్సైజ్ సిఐ నాగేష్, చింతలపూడి సిఐ మల్లేశ్వరరావులతో పాటు ఎస్ఐలు పాల్గొన్నారు.




## ప్రజలు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలి -సీపీయం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ప్లే కార్డులు పట్టుకొని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రజలు పెద్ద ఎత్తున మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలనికోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, ఎస్కే.అబీద, భయ్యా రాము, రాయల వెంకటేశ్వర్లు, బర్ల తిరపతయ్య, బోళ్ల ధర్మ, ఝాన్సీ, ఉపేందర్, మల్లికార్జున్, లక్ష్మీ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి విద్యా నికేతన్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



కృష్ణాష్టమి సందర్భంగా నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలోని శాంతి విద్య నికేతన్‌లో బుధవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుని, గోపికల వేషధారణలో అలరించారు. సంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గొడపర్తి రాంబాబు, చైర్మన్ పరంకుశం సునీత, ఉపాధ్యాయినీలు నాగలక్ష్మి, జరీనా, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్ష బాధ్యత బీసీలకే కేటాయించాలి

సారపాక, ప్రభాతవార్త:

భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్ష పదవి ఈసారి బీసీలకే అప్పగించాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేసాగాని శ్రీనివాస్ గౌడ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గురువారం బూర్గంపహాడ్ మండలం సారపాక పార్టీ కార్యక్రమంలో జరిగిన ఓబీసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి భద్రాద్రికొత్తగూడెం జిల్లా వరకు బీజేపీ అధ్యక్ష పదవి అగ్రవర్ణాల వారికి కేటాయించడం జరిగిందని, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో గెలుపు ఓటమిలను శాసించే స్థాయిలో బీసీ ఓటర్లు ఉన్నందున బీసీలకు ఈ జిల్లాలో అధిక ప్రాధాన్యతిస్తూ బీజేపే జిల్లా అధ్యక్ష పదవి బీసీలకే కేటాయించాలని రాష్ట్ర పార్టీకి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మండల అధ్యక్షులు వేలిశెట్టి రామారావు, ప్రధాన కార్యదర్శి బురా శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని యాదవుల వీధిలో కృష్ణాష్టమి సందర్భంగా గురువారం దుయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులందరికీ మహా అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం ఉట్టి కొట్టే కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మండలంలోని శ్రీ సీతారామంజనేయ స్వామివారి దేవాలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వవహించారు. గ్రామంలోని శ్రీ కృష్ణ యాదవ్ యూత్ వారు దేవాలయంకు వచ్చి భక్తి శ్రద్ధలతో ఉట్లు కొట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గోవిందా గోవిందా అనే నామ స్మరణతో ప్రదేశం అంతా దద్దరిల్లింది. సారపాకలో గాంధీనగర్ శ్రీ కృష్ణ ఆలయంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రామలు అర్చనలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. సాయంత్రం ఉట్టి ఉత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారిని పల్లకిలో సారపాక ప్రధాన వీధులలో ఊరేగింపుగా కోలాట నృత్యాలతో వీక్షకులను అలరించారు. ఈ కార్యక్రమంలో యాదవ్ సంగం పెద్దలు గల్లా నాగభూషయ్య, బొడ్డు నరసింహారావు, పెరుగు నాగేశ్వరరావు, బండారి సత్యనారాయణ, జక్కుల రాంబాబు, గల్లా సైదేశ్వరరావు, బొడ్డు నాగరాజు, పిల్లి గోపయ్య, బోయిన శ్రీనివాసరావు, కేశ దయాకర్, పిడుగు కొండలరావు, పోల్లేడి వెంకట్, మల్లంపూడి గణేష్, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు తిప్పికొట్టండి

### -సీపీయం నియోజకవర్గ కన్వీనర్ కారం పుల్లయ్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పి కొట్టాలని సీపీయం పార్టీ నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండలం ములకపాడు సెంటర్‌లో సీపీయం పార్టీ ఆధ్వర్యంలో నిత్యావసర ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కారం పుల్లయ్య మాట్లాడుతూ .. దేశంలో బిజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయని, పేద ప్రజలపై మోయలేని భారాన్ని మోపిందని, వచ్చే ఎన్నికల్లో బిజేపీకి తగిన బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళల రుణాలను రద్దు చేయాలని, రైతులు తీసుకున్న అప్పులు రుణమాఫీ వడ్డీ లేకుండా మాఫీ చేయాలని స్థలం లేని వారికి ఇంటిస్థలం ఇచ్చి అర్హులైన వారికి గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, కొత్త పెన్షన్ దారులకు కొత్త రేషన్‌కార్డులు, పెన్షన్‌లు విడుదల చేయాలని లేనిపక్షంలో రానున్న కాలంలో సీపీయం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, నాయకులు నిమ్మల మధు, గుడ్ల సాయిరెడ్డి, మడకం మహేంద్రనాథ్, కుర్సం రామచిట్టి, భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య చిన్నారులకు ఆర్థిక సహాయం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు బచ్చు సాగర్ సతీమణి రూపశ్రీ జన్మదినో త్సవం సందర్భంగా పెయింటర్ వృత్తిలో ఉన్న సునీల్ పిల్లలు శృతి, ప్రశాంత్‌లకు విద్య నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని జిల్లా మహాసభ అధ్యక్షులు చారుగుళ్ల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని పలువురు వక్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి నాళ్ళ సాయిచంద్, వాసవి ఆలయం అధ్యక్షులు పచ్చిపులుసు వెంకట సుబ్బారావు, అంపోలు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ వెళ్దాం జయప్రదం చేద్దాం

### -జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్

సారపాక, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలం సారపాక జామ మస్జిద్ మస్జిదే దావత్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఈనెల 10వ తారీఖు ఆదివారం సాయంత్రం 5 గంటలకు నల్లగొండ జిల్లా క్లాక్ టవర్ గ్రౌండ్‌లో జామియత్ ఉలమా సాధారణ సమావేశం నిర్వహించనున్నారని, ఈ సమావేశంలో జామియా ఉలమా జాతీయ అధ్యక్షులు మౌలానా మహమూద్ మదని, మౌలానా ఆఫీస్ పీర్ షబ్బీర్, మౌలానా ఏసానుద్దీన్ సాహెబ్ పాల్గొననున్నారని, ముస్లిం మైనార్టీల ఉనికికి ముస్లిం మైనార్టీల గుర్తింపు ముస్లిం మైనార్టీల ప్రయోజనాలను కాపాడేందుకు వివిధ వర్గాలు, బలహీన వర్గాల మధ్య ఐక్యత, సోదర భావాన్ని నెలకొల్పడం వక్ఫ్ ఆస్తుల సంరక్షణ కోసం, ప్రస్తుత పరిస్థితుల్లో మైనార్టీల సమస్యలను పరిష్కరించడానికి, అటువంటి ముఖ్యమైన బర్నింగ్ సమస్యల కోసం పెద్ద సంఖ్యలో ఈ సమావేశానికి హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జామియాతే ఉలేమా బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడు ఆఫీజ్ నయీమ్, మౌలానా సాధిక్ సాబ్, ఆఫీస్ ఆరిఫ్, మత పెద్దలు సయ్యద్ అహ్మద్, బాబాజీ, జలీల్ సాబ్, సాలార్ పాషా, పాష, రెహమాన్ షరీఫ్, అర్ ఫాత్, షారుక్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్‌లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

సారపాక, ప్రభాతవార్త:



స్థానిక సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థలలో కిడ్స్ ప్లే స్కూల్ నందు విద్యార్థులు శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించు కొని బ్రిలియంట్ ఉపాధ్యాయులు అంగరంగ వైభవంగా వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రాధా కృష్ణుల వేషధారణలతో చూపరులను ఎంతగానో అలరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బిఎస్ఆర్ అమ్మవారికి పూలమాలలు వేసి అనంతరం సాంప్రదాయ బద్ధంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమాజంలో నేటి కాలంలో విద్యార్థుల్లో దైవత్వాన్ని నింపడం మన యొక్క బాధ్యత, మన దేశ సంప్రదాయాలను పిల్లలకు గుర్తు చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు వారిలో ఎంతో ఉత్సాహాన్ని ఇస్తాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఒకరిపై ఒకరి పోటీతో ఉట్టి కొట్టి అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు.

# 'భారత్‌జోడో' స్ఫూర్తితో చైతన్యం కావాలి

## - ఏడాది పూర్తి నేపథ్యంగా

## కాంగ్రెస్‌శ్రేణుల ర్యాలీ

మధిర, సెప్టెంబర్7 ప్రభాతవార్త

దేశంలో నానాటికి దిగజారుతున్న రాజకీయ విలువలను కాపాడడం రాజ్యాంగస్ఫూర్తిని ప్రతిబింబించే విధంగా ప్రజలను సంఘటితం చేసేందుకు రాహూల్‌గాంధి చేపట్టిన భారత్‌జోడో యాత్ర దేశచరిత్రలో ఓమైలురాయిలాంటిదని కాంగ్రెస్‌బ్లాక్ కాంగ్రెస్‌అధ్యక్షుడు చావావేణు, పట్టణ అధ్యక్షుడు మిర్యాలరమణ అన్నారు. గురువారం కాంగ్రెస్‌పార్టీ ఎంపి ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహూల్‌గాంధి భారత్‌జోడో యాత్ర చేపట్టి ఏడాది పూర్తియిన సందర్భంగా పట్టణంలో కాంగ్రెస్‌శ్రేణులతో కలిసి ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా వారు



మాట్లాడుతూ కన్యాకుమారినుండి కశ్మీర్ వరకు 145రోజులు సుధీర్ఘపాదయాత్రను నిర్వహించి ప్రశ్నార్ధకంగా మారుతున్న ప్రజాస్వామ్య విలువలను రాజ్యాంగ స్ఫూర్తిని విలువలను కాపాడుతూ ప్రజాసమస్యలను తెలుసుకుంటూ మతసామరస్యానికి ప్రతీకగా దేశప్రజల భద్రత సంక్షేమం లక్ష్యంగా వారిని సంఘటితం చేసేందుకు రాహూల్ చేసిన యాత్ర దేశరాజకీయాల్లో పెనుమార్పులకు దోహదకారిగా నిలిచిందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పారుపల్లి విజయ్‌కుమార్, దారాబాలరాజు, బాజీ, రమణనాయక్‌లతో పాటు పలువురున్నారు.

# కాంగ్రెస్‌తోనే అట్టడుగు వర్గాలకు న్యాయం

## పిసిసి సభ్యులు పైడిపల్లి

ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 07

కాంగ్రెస్‌తోనే అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందని పిసిసి సభ్యులు పైడిపల్లి కిశోర్ కుమార్ అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా మండలంలోని రావినూతల గ్రామం ఇందిరగాంధీ విగ్రహం నుంచి బోనకల్ పంచాయతీ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించాయి. పిసిసి సభ్యులు కిశోర్ కుమార్ మహాత్మాగాంధీ, నెహ్రూ, ఇందిరా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి పాదయాత్రకు జెండాఊపి గురువారం ప్రారంభించారు. అనంతరం రావినూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి జడ్పిటిసి మోడి సుధీర్‌బాబు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రమేష్‌లు పూలమాలలు వేసి యాత్ర కొనసాగించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు



బైక్‌ర్యాలీగా చేరుకున్నాయి. బోనకల్‌లో అంబేద్కర్, జగజ్జీవన్‌రావు విగ్రహాలకు పూలమాలలు వేసి ర్యాలీనుద్దేశించి కిశోర్ కుమార్ మాట్లాడుతూ దేశప్రజలను ఏకం చేయడానికి రాహుల్ జోడో యాత్ర చేపట్టారని అన్నారు. మండలాధ్యక్షులు గాలి దుర్గారావు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో దేశంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. జడ్పిటిసి మోదుగు సుధీర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో దళిత, గిరిజనులపై విపరీతంగా దాడులు పెరిగాయన్నారు. ఈ ప్రభుత్వాలు వారికి ఏ మాత్రం రక్షణ కల్పించే పరిస్థితుల్లో లేవన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ఈ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రతి ఒక్కరూ ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు భూక్యా సైదానాయక్, చిలకా వెంకటేశ్వర్లు, దారెల్లి వెంకట నరసమ్మ, ముకారపు రవి, ఎర్రంశెట్టి సుబ్బారావు, ఉమ్మినేని బాబు, యంగళ దయామణి, కాంగ్రెస్ మండల నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు, ఉమ్మనేని కృష్ణ, చేబ్రోలు వెంకటేశ్వర్లు, గాంధీపథం నాయకులు పాసంగుల పాటి కోటేశ్వరరావు, బోయినపల్లి మురళీ, వట్టికుంట రామకృష్ణఫ, బంధం తిరుపతిరావు, నల్లమోతు సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ నాయకులు ఉమ్మినేని రమేష్, భూక్యా భద్రు, మార్పల్లి ప్రేమ్ కుమార్, కందుల పాపారావు, షేక్ జాని, గొడుగు కృష్ణ, ఏసుపొంగు హేమూన్, చింతేటి సురేష్, మేకల శరత్, శ్రీపాటి నాగరాజు, చిలకశివ, ఆళ్ల మురళీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం ,ఉచిత విద్యనందించాలి

ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 07

ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం, ఉచిత విద్యనందిచాలనే సద్దుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలు ఆ దిశగా సత్ఫలితాలను ఇవ్వడం లేదు. ప్రతి బడ్జెట్‌లో వందల కోట్ల రూపాయలు గురుకులాల కోసం కేటాయిస్తున్నా క్షేత్ర స్థాయిలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో ఆ నిధులు సరైన విధంగా అందడం లేదు. బోనకల్ మండలంలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో





పలురకాల సమస్యలు తాండవిస్తున్నాయి. కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలల్లోని సమస్యలపై జడ్పిటిసి మోదుగుసుధీర్‌బాబుకు విన్నవించుకోగా గురువారం ఆయన వసతి గృహాన్ని ఆకస్మికంగా పర్యవేక్షించారు. ఈ క్రమంలో ఆయన దృష్టికి పలురకాల సమస్యలు వచ్చినట్టు తెలిసింది.. ప్రతి విద్యార్థికి తరగతిని బట్టి 30 రూపాయలనుంచి 50 రూపాయలు ప్రతిరోజు ప్రభుత్వం కాంట్రాక్టర్‌కు చెల్లిస్తున్నా కాని ఆ స్థాయిలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం లేదని, నీళ్లచారు, కుళ్లిన కోడిగుడ్లు, కుళ్లిన కూరగాయలతో విద్యార్థులకు భోజనం పెడుతున్నారని ఆయన అన్నారు. విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేవని, కొన్నింటికి తలుపులు కూడా లేకపోవడంతఓ బాలికలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

**కనీస వసతులు కరువు**

గురుకుల పాఠశాలలో 600 మంది విద్యార్థులు ఉండగా వారికి అరకొరగా మరుగుదొడ్లు ఉన్నాయి. వాటికి తలుపులు కూడా లేక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. నీటి సమస్య కూడా తలెత్తడంతో ఉదయం 4 గంటలకు లేచిన వారికే నీళ్ల దొరుకుతున్నాయి. దీంతో ఉదయమే లేచి క్యూలో నిల్చొని స్నానం చేయాల్సిన దుస్థితి నెలకొంది.

**కాంపౌండ్ వాల్ నిర్మించాలి**

ఈ గురుకుల పాఠశాల కాంపౌండ్ వాల్



లేకపోవడంతో పాఠశాలలో చేరిన కొత్తలో విద్యార్థులు పలుమార్లు పారిపోవడం, మరికొంతమంది ఆకతాయిలు పాఠశాల వెనుకభాగం నుంచి రాత్రిపూట చొరబడిన ఘటనలు జరిగాయని, తమ పిల్లలకు భద్రత లేదని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.




## భగవద్గీత పద్యాలపోటీలలో 'భరత్' విద్యార్థుల ప్రతిభ



మధిర, సెప్టెంబర్7 ప్రభాతవార్త

కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని పట్టణంలోని గీతామందిర్‌లో నిర్వహించిన భగవద్గీత పద్యాల పోటీలలో పట్టణానికి చెందిన భరత్‌టెక్నోస్కూల్ విద్యార్థినిలు అన్విత, మునజా, మానస, నిచితలు అత్యుత్తమప్రతిభకనపరిచి బహుమతులను పొందారు. చదువుతో పాటు సామాజికబాద్యతలు, పురాణ ఇతిహాసాలలో తమకున్న ప్రతిభను విద్యార్ధులు కనపరచడం పట్ల విద్యాసంస్థల అధినేతలు శీలంవిద్యాలత, వెంకటరెడ్డిలు వారిని అభినందించారు.

## పోషకాహారంపై అవగాహనా ర్యాలీ




ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 07

మండలంలోని చిన్నబీరవల్లి అంగన్‌వాడీ కేంద్రం 2లో పోషకాహార అవగాహనా ర్యాలీని గురువారం నిర్వహించారు. ఈనెల 1 నుంచి 30 వరకు పోషకహార మాసంలో భాగంగా ప్రజలందరికీ అగాహన కల్పించే విధంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు అంగన్‌వాడీ టీచర్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ పిల్లలకు ఆట పాటలతో విద్యాబోధన జరుగుతుందని , బాల్యం ఇది ఎంతో అవసరమన్నారు. అధిక ఒత్తిడితో ప్రయివేట్ స్కూల్స్ నిర్వహించే విద్యాబోధన పిల్లల మైండ్‌ను ఒత్తిడికి గురిచేస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో విద్యనందించే అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మర్సకట్ల మరియమ్మ, మారుతి నాగలక్ష్మి, ఆయా పద్మ, ఎఎన్‌ఎం వెంకట్రావమ్మ, విఓఏలు. చిన్నారులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్07, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాకోర్టు ఆధ్వర్యంలో ఈ నెల 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ మహబూబాబాద్ కోర్టులో 9న లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు పెర్కొన్నారు. ఈ లోక్‌అదాలత్‌లో రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, భూతగాదా, కుటుంబ, వివాహ సంబంద, మోటారు వాహన యాక్సిడెంట్, ఎలక్ట్రిసిటి, చిట్‌ఫండ్, బ్యాంకు చెక్‌బౌన్స్ తదితర కేసులు ఇరుపక్షాల అంగీకారంతో రాజీ చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. కక్షిదారులు తమ కేసు వివరాలతో ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో రాజీ చేసుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అత్యధిక కేసులు రాజీ అయ్యేవిధంగా న్యాయవాదులు, పోలీసులు, ఇన్సూరెన్స్ కంపెనీవారు సహకరించాలని తెలిపారు.






# దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ

- నేటికీ ఏడాది అవుతున్న భారత్ జోడో యాత్ర
- పోస్టాఫీస్ సెంటర్ నుంచి భారీ ర్యాలీ
- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ

కొత్తగూడెం, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త: దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని, రాబోయే ఎన్నికల్లో దేశ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు భారత్‌జోడో యాత్ర చేసి చరిత్ర సృష్టించిన నాయకుడు రాహుల్ గాంధీ అని, ఆయన యాత్ర చేపట్టి ఏడాది పూర్తి కావచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌నుంచి బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్థూపం వరకు గురువారం ఎడవల్లి ఆధ్వర్యంలో భారీ రానయలీ చేశారు. అమరవీరుల స్థూపానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ యాత్రలో రాహులన




గాంధీ ఇప్పుడు ఉన్న బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలను ఏ విధంగా ఇబ్బంది పెడుతున్నాయో దగ్గర నుంచి చూశారని, 135 రోజులు సాగిన పాదయాత్రలో రాహుల్ 4081 కిలో మీటర్ల నడిచారన్నారు. 12 రాష్ట్రాలు, 75 జిల్లాలు, 76 లోక్ సభ స్థానాల్లో, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారన్నారు. మోదీ, కేసీఆర్ మరికొంత మంది నాయకులకు రాహుల్‌గాంధీ పాదయాత్రను చూసి గుండెల్లో రైళ్ల పరిగెత్తాయన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లో ఈ యాత్ర కొత్త జోష్ నింపిందన్నారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని, ఎవరెన్ని కుట్రలు చేసినా అఖండ మెజార్టీతో గెలుపొందుతున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్‌నాయకులు రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, నూకల రంగారావు, ఆంతోటి పాల్, వల్లపు వెంకటేశ్వర్లు, జలీల్, సిరంగి శ్రీనివాస్, కల్లేపల్లి రాజు, కొప్పుల రమేష్, ధన్బాద్ సునీల్, జరీనా, అక్బర్, శనగ లక్ష్మణ్, పాంచాల నాగభూషనం, జక్కుల శ్రీనివాస్, చాంద్‌పాషా, చారీ, సుబ్బారెడ్డి, కట్ట సోమయ్య, సారంగపాణి, మన్నే శ్రీను, బత్తుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రం వెంటనే ఏర్పాటు చేయాలి

**-నియోజకవర్గ ఆదివాసీ ఎమ్మెల్యే అభ్యర్థి వూకే రవి**

ములకలపల్లి, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :



45 మంది పైచిలుకు చిన్నపిల్లలు ఉన్న సీతారాంపురంలోని ధర్మనగర్ వలస ఆదివాసీ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఆదివాసీ ఎమ్మెల్యే అభ్యర్థి వూకే రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో గురువారం పర్యటించిన ఆయన పిల్లలకు సరైన పోషకాలు అందడంలేదని, పోషకాహారలోపంతో ఉన్న వారి కోసం అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేస్తే వారి ఆరోగ్యం కాపాడినవారవుతారన్నారు. ఇప్పటికే ఏడాది క్రితం ఇక్కడ కొందరు పిల్లలు పోషకాహారలోపంతో మృతిచెందారని, చింతలపాడులో కేంద్రం ఉన్నప్పటికీ అంతదూరం పిల్లలు వెళ్లలేకపోతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా మంచినీటి సౌకర్యంతో పాటు విద్యుత్ సౌకర్యంతో పాటు మౌలికసదుపాయాలు కల్పించాలని, కులం సర్టిఫికెట్లు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ రైతుసేన నాయకులు భద్రయ్య, పరిష్క రమేష్, చందు, చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## 12న విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు

ములకలపల్లి, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :

ములకలపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో ఈనెల 12న విద్యుత్ టీఎస్ఎన్‌పీడీసీఎల్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పాటు చేయడం జరిగిందని విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌పర్సన్ ఎన్.వీ.వేణుగోపాలచారి, టెక్నికల్ మెంబర్ తిరుమలరావు, ఫైనాన్స్ మెంబర్ ఆర్.చరణ్‌దాస్, ఇండిపెండెంట్ టెక్నికల్ మెంబర్ నరేందర్‌లు గురువారం తెలిపారు. 12న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు లోకల్ కోర్టు జరుగుతుందని, విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు మార్చడం, వోల్టేజీ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ పెంపుదల, అదనపు లోడు క్రమబద్ధీకరణ, సర్వీసు పేరుమార్పు, వాడకం కన్నా హెచ్చు మొత్తంలో బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీసు రద్దుపై తమ ఫిర్యాదులు అందించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఐజేయూ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:



జర్నలిస్టు డే సందర్భంగా ఇమంది ఉదయ్ కుమార్‌కు ఘనంగా సన్మానం చేశారు. బుధవారం రాత్రి కొత్తగూడెంలో పద్మశాలి సంఘం సభ్యు ల ఆధ్వర్యంలో జర్నలిస్టుల డే సందర్భాన్ని పురస్కరించుకొని సత్కరించారు. పద్మశాలీ నాయకులు మాట్లాడుతూ... జర్నలిజంలో అంచలంచెలుగా సామాన్య రిపోర్టర్‌గా ప్రస్థానం ప్రారంభించి ఇండియన్ జర్నలిస్టు యూనియన్‌కు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికల్లో విజయం సాధించారని అన్నారు. ప్రస్తుతం ఉదయం తెలుగు దినపత్రికను స్థాపించి ఏపీ, తెలంగాణలో నిర్వహిస్తున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో వంగర సీతారాం, తుమ్మ రమేష్, జాగిరపు మల్లేష్, బిర్రు నరసింహారావు, రాయలింగు, వెంగళ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

పాల్వంచ, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:



కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోస్టాఫీస్ సెంటర్‌లో డెకరేషన్ లైటింగ్ అసోసియేసన్ ఆధ్వర్యంల వీటిని చేపట్టారు. ఈ వేడుకల్ని శ్రీకాంత్, రమేష్, సాయి, శ్రీకర్, బన్నీ ఇంకా అనేకమంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది చిన్నారులు పాల్గొన్నారు. అలానే శ్రీకృష్ణుడి వేషధారణలతో కూడిన చిన్నారులు ఫ్యాన్సీ డ్రెస్‌లు వేసుకొని వచ్చారు. చాలా మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారత్‌జోడో యాత్రకు ఏడాది

**- రాహుల్ గాంధీతో చేసిన పాదయాత్ర నూతన ఉత్సాహం ఇచ్చింది**

**- టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు**

సుజాతనగర్, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త: దేశ రాజకీయాల్లో రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఎంతటి మార్పులు తెచ్చిందో అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు తెలంగాణలో 13 రోజులు రాహుల్ గాంధీతో భారత్‌జోడో యాత్రలో తెలంగాణ రాష్ట్రం మక్తల్ నుంచి మహారాష్ట్రలోని ఛత్రపతి శివాజీ గుడి వరకు 385 కిలో మీటర్లు కలిసి నడిచిన పాదయాత్రను, ఆ సమయంలో తనను కలిసిన ప్రజలతో రాహుల్‌గాంధీ వ్యవహరించిన తీరును గుర్తు చేసుకున్నారు. రాబోయే రోజుల్లో చేపట్టనున్న రెండో విడత యాత్రలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటనలో భాగంగా సుజాతనగర్ మండలంలో పర్యటన ఉంటుందన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క, తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఏఐసీసీ మెంబర్ , డీసీసీ జిల్లా అధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ద్వారా పార్టీ అధిష్టానానికి, ఏఐసీసీ నాయకులకు విజ్ఞప్తి చేస్తామన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్ఫూర్తి ర్యాలీ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త: ఏఐసీసీ, టీపీసీసీ, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య పిలుపుమేరకు గురువారం భద్రాచల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ ఆధ్వర్యంలో దేశ ప్రజల సమైక్యత కోసం రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 145 రోజులు, 12 రాష్ట్రాలు రెండు కేంద్రపాలిత ప్రాంతాలు, 4081 కిలోమీటర్లు కొనసాగిన పాదయాత్రకు మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా భద్రాచలం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి వందలాదిమంది కాంగ్రెస్ కార్యకర్తలతో స్ఫూర్తి ర్యాలీగా బయలుదేరి, బ్రిడ్జి సెంటర్ నందు గల ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలవేసి, తిరిగి ర్యాలీగా వస్తూ అంబేద్కర్ సెంటర్ నందు గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ ముగించడం జరిగింది. ర్యాలీ ముగింపు అనంతరం ఎల్‌డీఎంఆర్‌సీ నాయకులు, టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్ మాట్లాడుతూ.. జోడో యాత్ర ద్వారా దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీతో మమేకమయ్యారని, రాబోవు ఎన్నికలలో కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని దేశ ప్రజలు ప్రతి ఒక్కరికి సమన్యాయ పాలన అందిస్తామని వారు అన్నారు. ఈ స్ఫూర్తి ర్యాలీలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఖాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, అడబల వెంకటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుదీర్, ఎన్ఎస్‌యుఐ డివిజన్ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, మగపు రాజు, రాసామాల రాము, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ నాయకులు లంక అబ్బులు, దర్సి సాంబశివరావు, సర్పంచ్ సోడే చలపతి, కోడి చంటి, పిలక వెంకట రమణా రెడ్డి, చర్ల మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పార్టీని నిర్మించడమే టివిఆర్ చంద్రంకు మనం ఇచ్చే ఘన నివాళి

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబురావు**

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:



భద్రాచలం నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసి, క్షేత్రస్థాయిలో నిర్మించడమే కామ్రేడ్ టివిఆర్ చంద్రంకు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు అన్నారు. కామ్రేడ్ టివిఆర్ చంద్రం 17వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం వద్ద పార్టీ పతాకాన్ని రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో డాక్టర్ మిడియం బాబురావు మాట్లాడుతూ.. ఉమ్మడి భద్రాచలం డివిజన్‌లో మార్క్సిస్టు పార్టీ ఉద్యమ నిర్మాతల్లో కామ్రేడ్ టీవీఆర్ చంద్రం ఒకరు అని అన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కీ బాలరాజు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుక్య రమేష్, ఎం.రేణుక, సున్నం గంగా, పార్టీ సీనియర్ నాయకులు బిబిజి తిలక్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకటరెడ్డి, పాల్గొన్నారు.

# హోంగార్డు ఆత్మహత్యాయత్నానికి సీఎం కారణం

**- ఎంతమంది ఉసురుపోసుకొని పాలన సాగిస్తారు**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్**




*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:*
చాలీచాలని జీతాలతో జీవితాలను వెల్లదీస్తున్న హోంగార్డులపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు వల్లే హోంగార్డు రవీందర్ ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. గురువారం బీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2017 సంవత్సరంలో అసెంబ్లీ సమావేశాల సాక్షిగా హోంగార్డులందరినీ పర్మినెంట్ చేస్తానని, హోంగార్డులకు ఉద్యోగ భద్రత ఆరోగ్యబీమా లాంటి సౌకర్యాలు కల్పించి కడుపులో పెట్టుకొని చూసుకుంటా అని హామీ ఇచ్చి కేసీఆర్ మోసం చేశారని ఆరోపించారు. ఆరు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికీ ఆ హామీ నీటి మీద రాతలా నిలిచిపోయిందని, హోంగార్డులతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ వారికి సకాలంలో జీతాలు సైతం చెల్లించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులు నిర్వహించి రిటైర్మెంట్ తీసుకున్న తర్వాత వారికి భరోసా కల్పించేందుకు ఏ విధమైన బెనిఫిట్స్ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, వంగా రవిశంకర్, వినయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మెకు టీఎస్‌టీయూఎఫ్ మద్దతు

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:*



విద్యాశాఖలో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు పద్దతిలో సుమారు 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పర్మినెంట్ చేయాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న దీక్ష 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. కాంట్రాక్టు, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్, రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, నిత్యావసర వస్తువుల ధరలు అనుగుణంగా వేతనాలు పెంచాలని, జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పాల్వంచ మండల కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో రాంబాబు, బానోత్ మంగీలాల్ నాయక్, ఆర్వపల్లి సత్యనారాయణ, భూక్యా మోహన్, భట్టు చందు, హాతీరాం, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మెగాజాబ్ మేళాను జయప్రదం చేయండి

*సుజాతనగర్, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:*
డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన వేపలగడ్డలోని అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కాలేజీలో జరిగే మెగాజాబ్ మేళాను జయప్రదం చేయాలని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ, చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరరావులు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఐటీ, బ్యాంకింగ్, ఫార్మా, మార్కెటింగ్ లాంటి 40 కంపెనీల ద్వారా 2 వేల మందికి ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు.






## నాణ్యతా ప్రమాణాలు పాటించని గుత్తేదారులు

**-చోద్యం చూస్తున్న అధికారులు**

*ములకలపల్లి, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :*



పంచాయతీ కార్యాలయం నిర్మాణం విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా గుత్తేదారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు విమర్శించారు. గురువారం మాధారంలో నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులను ఆయన నాయకులతో కలిసి పరిశీలించారు. ఇసుక అధికారిక ర్యాంపు నుంచి తెప్పించాల్సి ఉండగా వాగుల నుంచి మట్టితో కూడిన ఇసుకతో నిర్మాణ పనులు చేస్తున్నారని విమర్శించారు. నాణ్యతలేని సిమెంటు ఇటుకలతో నిర్మించిన భవనం ఎన్ని సంవత్సరాలు నిలుస్తుందని, ఇంత జరుగుతున్నా అధికారులు చోద్యం చూస్తూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ప్రధాన రహదారి పక్కన నాణ్యతలేని పనులు జరుగుతుంటే సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరవైందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని కార్యాలయాలు నిర్మిస్తుంటే అధికారులు గుత్తేదారుకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పనులను పరిశీలించి నాణ్యతతో నిర్మాణం చేపట్టాలని లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వూకంటి రవికుమార్, వినోద్, గద్దం వెంకటేశ్వర్లు, రాజసూర్య, ముదిగొండ రవికుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*ములకలపల్లి, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :*



లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ములకలపల్లి శిశుమందిర్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు కేదారేశ్వరరావు, శిశుమందిర్ నిర్వాహకులు కుంజా జగన్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో శోభాయాత్ర నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమాలతో పలువురిని విశేషంగా ఆకట్టుకున్నారు. ఉట్టికొట్టే కార్యక్రమం సాయంత్రం నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గెలుపొందిన వారికి రూ.1000 నగదు బహుమతిని క్లబ్, శిశుమందిర్ నిర్వాహకుల చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ కోశాధికారి గాడె తిరుపతిరెడ్డి, క్లబ్ బాధ్యులు రేపాక ప్రసాదరావు, ఎండి.రంజాన్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఈసారి లంబాడా గిరిజనులకు అవకాశం ఇవ్వాలి

**- కొత్తగూడెం నుంచి ఎమ్మెల్యే స్థానానికి దరఖాస్తును అందజేసిన మాలోత్ గాంధీ**

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:*



జిల్లాలో జనరల్ స్థానం అయిన కొత్తగూడెం నియోజకవర్గ స్థానం నుంచిపోటీ చేసేందుకు ఈ సారి లంబాడీ గిరిజనులకు అవకాశం కల్పించాలని, తమను కూడా గుర్తించి సముచిత స్థానం కల్పించాలని బీజేపీ నాయకులు మాలోత్ గాంధీ అన్నారు. గురువారం కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నారు. బీజేపీ రాష్ట్ర ప్రతినిధులకు వినతి పత్రం అందించారు. ఎలాగైనా సరే తనకు అవకాశం ఇస్తే ఖచ్చితంగా గెలుస్తానని, లాంబాడీ గిరిజనుల ఓట్లు అన్ని తనకే వస్తాయని, పార్టీ అధినాయకత్వం తనకు అవకాశం కల్పించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ ఎడ్లపల్లి శ్రీనివాస్, రమేష్‌లు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా బాధ్యత బీసీలకే కేటాయించాలి : రాయుడు

*చుంచుపల్లి, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్ష పదవిని ఈ సారి బీసీలకే అప్పగించాలని చుంచుపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు రాయులు నాగేశ్వరరావు రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని కోరారు. ఇప్పటి వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరకు బీజేపీ అధ్యక్ష పదవి అగ్రకులాల వారికి కేటాయించడం జరిగిందని, కానీ నేడు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పరిస్థితి దృష్ట్యా పెద్ద సంఖ్యలో బీసీలు బీజేపీకి అండగా ఉన్న నేపధ్యంలో కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ సారధ్యంలో 27 మంది బీసీలకు కేంద్ర మంత్రులుగా అవగాహన ఇచ్చారని, డాక్టర్ కే.లక్ష్మణ్‌ను జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా, రాజ్యసభ సభ్యులుగా, పార్లమెంట్ బోర్డు మెంబర్‌గా నియమించారని, కాబట్టి బీసీలకే జిల్లా బాధ్యతలు ఇవ్వాలని కోరారు.

## డీఈవోను కలిసిన వ్యాయామ ఉపాధ్యాయులు

*కొత్తగూడెం స్పోర్ట్స్, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:*



జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎం.వెంకటేశ్వ రచారీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పాఠశాల క్రీడా కార్యదర్శి స్టెల్లా ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు మర్యాద పూర్వకంగా కలిశారు. జోనల్, జిల్లా స్థాయి క్రీడల నిర్వహణ కోసం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. అందుకు డీఈవో తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించిన విషయంలో మండల విద్యాధికారులు ప్రధాన ఉపాధ్యాయులు అందరూ చాలా విస్తృతంగా పనిచేస్తున్నారన్నారు. పీఈటీలు నరేష్ కుమార్, నాగలక్ష్మి, వేణు గోపాలరావు, సుజాత, రాము తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మగుడిలో గురువారం అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో వైభవంగా సువర్ణ పుష్పార్చన చేశారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈవో రజనీకుమారి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు మహిపతి రామలింగం, ధర్మకర్తలు గంధం వెంగళరావు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ నెల 13వ తేదీన దేవాలయంలో టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 11 షాపులను 3 సంవత్సరాల కాల పరిమితికి ఉంటాయని చెప్పారు.

## మైనార్టీ గురుకులంలో లెక్చరర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

పాల్వంచ, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:



జిల్లాలోని పాల్వంచలో ఉన్న మైనార్టీ గురుకుల కళాశాలలో జువాలజీ, కెమిస్ట్రీ లెక్చరర్లు, స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల షేక్ బిపాషా తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు సబ్జెక్టు లెక్చరర్ పోస్టుల కోసం ఎంఎస్సీ, బీఈడీ అర్హత, స్టాఫ్ నర్సు పోస్టుకు జీఎన్ఎం, బీఎస్సీ (నర్సింగ్) కలిగి ఉండి కనీసం నాలుగు సంవత్సరాల అనుభవం ఉండాలని అన్నారు. అభ్యర్థులు తమ ధరఖాస్తులను బయోడేటాతో పాటు విద్యార్హత నకలు, అనుభవం సర్టిఫికెట్ నకలు, ఆధార్ కార్డు నకలు, రెండు ఫోటోలతో కలెక్టరేట్‌లోని జిల్లా మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో అందజేయాలని, మరింత సమాచారం కోసం 9581786989కు సంప్రదించాలని కోరారు.

# కార్మికుల కష్టార్జితాన్ని ప్రభుత్వానికి దోచిపెట్టేందుకు ఏరియర్స్ జాప్యం



**- 23 నెలల 11వ వేజ్‌బోర్డు బకాయి వేతనాలు ఒకే దఫా చెల్లించాలి**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

కొత్తగూడెం, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వానికి ఊడిగం చేస్తున్న సింగరేణి యాజమాన్యం కార్మికుల కష్టార్జితాన్ని దోచిపెట్టి మెప్పు పొందేందుకు కార్మికులకు రావాల్సిన వేజ్‌బోర్డు ఏరియర్స్ చెల్లింపులో జాప్యం చేస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ఆరోపించారు. 23 నెలలకు సంబంధించి 11వ వేజ్‌బోర్డులు పెరిగిన వేతనాలు ఒకే దఫా చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం సింగరేణి హెడ్డాఫీస్ ఎదుట చేపట్టిన దీక్షలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీఎస్ఆర్, డీపిర్ ట్యాక్స్, ఎమ్మెల్యేలకు ప్రత్యేక నిధుల రూపంలో ప్రరభుత్వం సింగరేణి ఖజానాకు గండి కొడుతోందని, దీనికి యాజమాన్యం, సర్కార్ , టీబీజీకేఎస్ సహకరిస్తూ సంస్థను దివాలా తీయిస్తున్నారని ఆరోపించారు. ఏరియర్స్‌ను కార్మికులకు యాజమాన్యం చెల్లించకుండా వాయిదాల పద్ధతిలో చెల్లించేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటని, ఏరియర్స్ డబ్బులు కార్మికుల కష్టార్జితం అని, ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం చెల్లించేవి కాదని, గడిచిన ఆర్థిక సంవత్సరంలో సంస్థ ఆర్జించిన లాభాల్లో కార్మికులకు 35 శాతం వాటా చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మాలపాటి శేషయ్య, వంగా వెంకట్, వీరస్వామి, మల్లికార్జున్‌రావు, రమణమూర్తి, గట్టయ్య, ఉమాయూన్, సందెబోయిన శ్రీనివాస్, గుమ్మడి వీరయ్య, తిరుపతి, ఏసుపాదం, అనంతలక్ష్మీ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు

కొత్తగూడెం, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:



అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దూసుకుపోతోందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలిచి సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం పట్టణంలోని 19,20,21,22,32 వార్డుల్లో వనమా సుడిగాలి పర్యటన చేశారు. సుమారు రూ.14 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు ప్రారంభించారు. అభివృద్ధిని చూసి సహించలేకనే ప్రతిక్షాలు గ్లోబల్ ప్రచారం చేస్తున్నాయని, సీఎం కేసీఆర్ కారణజన్ముడని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, కాసుల వెంకట్, ఎంప రజాక్, కమిషనర్ రఘు, డీఈ రవి, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహనుమంతరావు పాల్గొన్నారు.



## ఉద్యోగుల మెడికల్ అటెండెన్స్ బుక్ డిజిటలైజేషన్‌పై సమీక్ష

కొత్తగూడెం, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:

సింగరేణి ఉద్యోగుల మెడికల్ అటెండెన్స్ బుక్ డిజిటలైజేషన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఎస్‌హెచ్ఎంఎస్) అప్‌లోడ్‌పై సమీక్షా సమావేశాన్ని జీఎం పర్సనల్ బసవయ్య నిర్వహించారు. గత నెల 28న జారీ చేసిన సర్క్యూలర్ ప్రకారం సింగరేణి ఉద్యోగుల, వారి కుటుంబ సభ్యుల వివరాలను హాస్పిటల్ మేనేజ్‌మెంట్ సిస్టం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి డిజిటలైజేషన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్ బసవయ్యతో పాటు ధన్పాల్ శ్రీనివాస్, హరిప్రసాద్, హరిశంకర్, వి.శ్రీనివాస్ పోత్దార్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, డీవైపీఎంలు గట్టు స్వామి, కే.శివకుమార్, సుశీల్, అనీల్‌కుమార్, కిరణ్‌కుమార్, ఎం.శ్రీనివాస్, ప్రవీణ్, సత్యనారాయణ, డీవైఐటీ మేనేజర్ రీష్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమోషన్ లిస్టులకు సంబంధించి అభ్యంతరాలు ఉంటే తగు ఆధారాలతో వెరిఫికేషన్ చేయించుకోవాలి

**- జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారీ**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:



జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో బదిలీ షెడ్యూల్‌కు సంబంధించి, బదిలీకి ధరఖాస్తు చేసుకున్న 2959 మంది ఉపాధ్యాయుల ధరఖాస్తులను అన్‌లైన్ కన్ఫర్మేషన్ చేయడమైందని, ఈ ప్రక్రియలో 23 మండలాలకు సంబంధించిన మండల విద్యాధికారులు, టెక్నికల్ పర్సన్లు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో హాజరై సంబంధిత అభ్యర్థుల డాక్యుమెంట్లను తుది జాబితాలను సంతకాలతో సమర్పించారు. అదే విధంగా 8,9 తేదీల్లో రెండు రోజుల పాటు సింగరేణి హైస్కూల్‌లో ప్రమోషన్ షెడ్యూల్‌లో భాగంగా ఇప్పటి వరకు విడుదల చేసిన సీనియార్టీ జాబితాలో అభ్యంతరాలు ఉన్న యెడల తగు ఆధారాలతో కూడిన డాక్యుమెంట్లను వెరిఫై చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు సతీష్‌కుమార్, సైదులు, కిరణ్‌కుమార్, ఎంఈవోలు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మలింగేశ్వర స్వామి ఆలయంలో కోటిలింగాలు

పాల్వంచ, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:



పాత పాల్వంచ చింతలచెర్వు ఆత్మలింగేశ్వర స్వామి ఆలయంలో కర్మ పవిత్రమైన ఆధ్యాత్మిక కేంద్రంగా విరజిల్లుతున్న పాల్వంచ పట్టణంలో ఎందరో భక్తులకు ధార్మిక చింతన కలిగించేలా నిర్మించిన చింతలచెరువు ఆత్మలింగేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో ఆరో రోజుగా కోటిలింగాల అభిషేకంలో భాగంగా అరుదైన మహా మహిమాన్వితమైన ఈశ్వర సేవ భాగం భాగ్యంలో శ్రావహనాసం తమ మిత్ర మండలికి దక్కిందని వ్యవస్థాపకురాలు కంచర్ల విమల అన్నారు. ఈనెల 30వ తేదీన కాశీలో జరిగే కోటి లింగాల పార్థవ శివ లింగాల అభిషేకంలో మీ స్వహస్థలతో తయారుగావించిన వాటిని కూడా అందించాలని తపనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆలయ ధర్మకర్త మచ్చ శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు జితేంద్ర సంపూర్ణ మహిళా భక్తులు వీటిని తయారు చేశారు.

# మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేసేలా సిఫార్సు చేయండి

**- డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ, సెప్టెంబర్ 7 - ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులవిధులను రెగ్యులర్ చేసేలా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ నాయకులు, సలహాదారులు కొత్వాల నాయకత్వంలో కమీషనర్ అజ్మీరా స్వామితో చర్చించి వినతి పత్రం సమర్పించారు. గత 25 సంవత్సరాలుగా చాలీచాలనీ జీతాలతో కార్మికులు, మున్సిపాలిటీలో పనిచేస్తున్నారని, పెరుగుతున్న ధరలతో కుటుంబాల పోషణ భారం అవుతుందని అన్నారు.



ప్రభబుత్వం వీరి బాధలను దృష్టిలో పెట్టుకొని ఉద్యోగ భద్రత కల్పించేలా రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొందిల రాంబాబు, సిరాజుద్దీన్, షేక్ జానీ, బి.కిరణ్, చావా రవి, ప్రసాద్, రమేష్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి తమ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు ప్రచారం చేసుకోవాలి

-మంత్రి అజయ్‌పై అభియోగాలు ప్రచారం చేయడం కాదు

-ఇందిరమ్మ రాజ్యం కాదు .. ఇందిరమ్మ ఇండ్లలో జరిగిన అక్రమాలు చెప్పండి

-ఉమ్మడి జిల్లాలో 10కి 10 సీట్లు గెలుస్తాం అనడం హాస్యాస్పదం

-జిల్లా అభివృద్ధికి మంత్రి పువ్వాడ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు

-బీఆర్ఎస్ పార్టీ నేతలు



ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త : మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యాక్రమంలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు నాగరాజు, నాయకులు ఆకులమూర్తి మండిపడ్డారు. గురువారం మంత్రి క్యాంపు కార్యాలయంలో సూడా చైర్మన్ విజయ్‌కుమార్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, షేక్ షకీన, తోగరు భాస్కర్, ఉపేందర్‌లతో కలిసి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఏమి చేసిందో ప్రజలకు వివరించాలని, మీరు చేసినది ఏమైనా ఉంటే చెప్పుకోండి .. మా మంత్రి అజయ్‌కుమార్‌పై అబద్దాలు, అసత్యాలు ప్రచారం చేస్తే సహించేది లేదని దుయ్యబట్టారు. మీరు ఏమి చేస్తారో చెప్పుకోండి .. మా పార్టీపై ఆరోపణలు చేయడం ఎందుకని ప్రశ్నించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10కు 10 ఎమ్మెల్యే సీట్లు గెలుస్తాం అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, ఇందిరమ్మ రాజ్యం తెస్తామని అంటున్నారు .. మీ హయంలో ఇందిరమ్మ ఇళ్ళల్లో జరిగిన అక్రమాలపై ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం భావితరాలకు మేలు జరిగే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు మున్నేరు, గోళ్ళపాడు చానల్ సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోయారని, ప్రజల గురించి ఎందుకు ఆలోచించలేదని, మిమ్మల్ని నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు ఏం న్యాయం చేశారని ప్రశ్నించారు. జిల్లాలో నలుమూలల సీఎం కేసీఆర్ చొరవతో, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కృషితో 9 ఏళ్ళలో అభివృద్ధి చేసుకున్నామని, జిల్లా అభివృద్ధికి మంత్రి పువ్వాడ నాయకత్వం ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. అజయ్‌కుమార్‌పై అసత్య ఆరోపణలు, అబద్దాలు ప్రచారం చేస్తే రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ది చెబుతారని హితవు పలికారు. అనంతరం ఆకుల మూర్తి మాట్లాడుతూ .. పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధోరణి మొత్తం వ్యాపార ధోరణి అని, ఆయన గురించి వెబ్ సిరీస్ తీయవచ్చునని, ప్రజలు నవ్వుకోవడం ఖాయమని, నేను ఒకప్పుడు ఆయన అనుచరుడనే .. ఆయన అసలు స్వరూపం చూశాకే నిజం తెలిసిందని అన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బీఆర్ఎస్ పార్టీ ఎందుకు దూరం పెట్టిందో అందరికి తెలుసునని, ఉన్న పార్టీలోనే పార్టీ అభ్యర్థులను ఓడించాడని, అసలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎక్కడ నుండి పోటీ చేస్తాడో తెలుసా .. ఇప్పటికి ఆయనకే స్పష్టత లేదని ఎద్దేవా చేశారు. ఖమ్మంలో పోటీ చేస్తే డిపాజిట్లు కూడా రావదం జోష్యం చెప్పారు. మీ వ్యాపారం కోసం జిల్లాలో ఆత్మీయ సమ్మేళనాలు పెట్టారని, ఆత్మీయ సమ్మేళనాలలో ప్రకటించిన అభ్యర్థుల పరిస్థితి ఏమిటో పొంగులేటి సమాధానం చెప్పాలని అన్నారు. పొంగులేటి ఎక్కడ పోటీ చేసిన ఓడించడానికి టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ .. గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌పై పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, బీఆర్ఎస్ పార్టీలో ఉ ఒడి మీరు చేసిన నాసిరకంగా కాంట్రాక్ట్ పనులపై ఈ తమ్ముడు విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశాడని, ఎన్నో అక్రమాలకు పాల్పడిన మీరు సీఎం కేసీఆర్, మంత్రి పువ్వాడపై ఆరోపణలు చేయడం గురువిదా సామెత గుర్తుకువస్తుందని అన్నారు. మంత్రి పువ్వాడపై అసత్య ఆరోపణలు చేస్తే రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు.




## దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**బాధితుడు సత్యనారాయణ**



ఖమ్మం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : కారులో వచ్చి మాపై దాడిచేసి బలవంతంగా భూమిని అమ్మినట్టు బాండ్ పెపర్లపై సంతకాలు చేయించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పెరసాని సత్యనారాయణ ఆరోపించారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెరసాని సత్యనారాయణ ఆయన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ..... ఖమ్మం నగరం కవిరాజు నగర్‌లోని నివాసముంటున్నామని, వ్యాపారం నిమిత్తం 2016లో అదే కవిరాజ్‌నగర్‌కు చెందిన ఓ వ్యక్తి వద్ద వడ్డీకి రూ. 8.5లక్షలు అప్పుగా తీసుకున్నామని, దానికి సంబంధించి, మా భూమికి చెందిన ఒరిజనల్ పాస్‌బుక్, 2ఖాళీ చెక్కులు, ఒక ప్రాంసరి నోటు సంతకాలు చేసి తీసుకున్నారని ఆరోపించారు. కామేపల్లిలోని సర్వే నెంబర్ 244/4లో గల ఎ॥2.27కుంటల భూమికి వచ్చే కౌలుతో పాటు, వడ్డీ డబ్బులు కూడా కడుతున్నామని తెలిపారు. అయినా రావాలని వేధిస్తున్నా రని వాపోయారు. ఈ నెల 5న ఓ కాంగ్రెస్ కార్పొరేటర్ భర్త, అతని అనుచరులు బెదిరించారని ఆరోపించారు. రూ. కోటి విలువ చేసే భూమిని ఆక్రమించుకునేందుకు చేస్తున్న కుట్రపై జిల్లా అధికారులు స్పందించి విచారణ చేసి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాగమణి, కొడుకు కిషోర్, కూతురు ప్రియాంక పాల్గొన్నారు.

## కేసీఆర్, హరీష్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం



ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : ఖమ్మం డాక్టర్స్ మెడికల్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం ముఖ్య మంత్రి కేసీఆర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు చిత్రపటాలకు విద్యార్థులు పాలాభిషేకం చేశారు. నీట్ కౌన్సిలింగ్ 7వ తేదీకి అదనంగా 8వ తేదీకి పొడిగించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా కోటాలో సీటు సంపాదించేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించేందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ మెడికల్ అకాడమీ డైరెక్టర్లు రాయల సతీష్‌బాబు, ఈగ భరణి, పలువురు విద్యార్థినీలు పాల్గొన్నారు.

## మోడీ పాలనలో కార్పొరేట్ శక్తులకు రాయితీలు-పేదలపై భారాలు

**-మిడియం బాబురావు, మచ్చా వెంకటేశ్వర్లు**

**-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ**



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త: కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం పేదలపై పన్నుల భారం మోపుతూ కార్పొరేట్ శక్తులకు రాయితీలు కల్పిస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు. సిపిఎం కేంద్ర కమిటీ పిలుపు భాగంగా గురువారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను నిరసిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ.. దేశంలో రోజురోజుకీ నిత్యవసర సరుకుల ధరలు హద్దు అదుపు లేకుండా పెరుగుతున్నాయని, బియ్యం, పప్పు, ఉప్పు, కూరగాయలు, నూనె ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. పేదరికంలో మగ్గుతున్న కోట్ల మంది ప్రజలపై పన్నుల భారం మరింత పెంచి దారిద్రంలోకి నెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మభ్యపెడుతోందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై రానున్న కాలంలో సిపిఎం ప్రజా ఉద్యమాలను నిర్మిస్తోందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కీ బాలరాజు, పార్టీ సీనియర్ నాయకులు బిబిజి తిలక్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, ఎం.రేణుక, ఎస్.గంగ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకటరెడ్డి, బండారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు, పి.సంతోష్ కుమార్, ఎన్.లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి.సీతాలక్ష్మి, బి.కుసుమ, ఎస్.నాగరాజు, పసిడి ఫిరోజ్, లక్ష్మణ్, పాల్వంచ పట్టణ నాయకులు సత్య తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మేయర్



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 50, 35 డివిజన్‌లో గురువారం నగర మేయర్ పునుకొల్లు నీరజ పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. ముందుగా 50వ డివిజన్ పి.వి నరసింహారావు పార్కు నందు రూ.10,65,000 వ్యయంతో యోగా షెడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 35 డివిజన్ బురద రాఘాపురం నందు నూతనంగా నిర్మించిన క్వర్టును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. పీవీ నరసింహారావు పార్క్ వాకర్స్ అసోసియేషన్, సీనియర్ సిటిజన్స్ యోగా సభ్యులు మేయర్‌ని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్‌కుమార్, 35వ డివిజన్ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకటరావు, బోజడ్ల రామ్మోహన్‌రావు, మాటేటి నాగేశ్వరరావు, దరిపల్లి శ్రీను, బాలిని శ్రీను, గోరంట్ల రవి, గౌస్, ఏఈ శోభన్‌బాబు పాల్గొన్నారు.

## పర్ణశాలలో వైభవంగా ఉంజల్ సేవలు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :: దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారికి గురువారం శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ఉంజల్ ఉత్సవ కార్యక్రమాన్ని వేదపండితులు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. శ్రీవైష్ణవ ఆగమశాస్త్రం ప్రకారం ఈ ఉంజల్ సేవను నిర్వహించారు. శతనామార్చన విశేషభోగోత్సవం నివేదిత కార్యక్రమాన్ని అర్చకులు శేషం కిరణ్‌కుమారాచార్యులు, క్రిష్ణామాచార్యశ్రీకాంత్, నర్సింహాచార్యులు, ఈ ఉంజల్ ఉత్సవాన్ని శాస్త్రయుక్తంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ ప్రసాద్, సిబ్బంది రాము, శివ తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ విద్యాలయంలో కృష్ణాష్టమి వేడుకలు



ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : బుల్లి రాధమ్మల నడుమ చిన్ని కృష్ణుల కేరింతలతో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ దుస్తుల్లో పిల్లలు ముస్తాబైయ్యారు. విధిగా శ్రీ కృష్ణ పూజను చేసి పిల్లలు ఉట్టి కొట్టి సందడి చేశారు. సెలవు అయినా పిల్లలు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి పాఠశాలలో జరుపుకుంటారని పాఠశాల ప్రధానాచార్యా సంతోషా గౌతమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, పాఠశాల కార్యదర్శి ఎస్ శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు సురేఖ, సహ కార్యదర్శి వరణ్, పాఠవృాలలోని ఆచార్యులు, మాతాజీలు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




# మణుగూరులో కాంగ్రెస్ భారీ జోడో యాత్ర ప్రదర్శన

## -పెద్ద ఎత్తున ప్రదర్శనలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్07:

మణుగూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం జోడో యాత్ర సంవత్సరం పూర్తి శుభ సందర్భంగా మద్దతుగా భారీ ప్రదర్శన నిర్వహించారు. భారతదేశ ప్రజలను ఏకం చేయడంతో పాటు వారి సమస్యలు వినడమే లక్ష్యంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, ఎంపీ రాహుల్‌గాంధీ నేతృత్వంలో భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ప్రారంభించి సంవత్సరం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా పినపాక నియోజకవర్గంలోని మణుగూరు పట్టణం నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగనే జోడో




యాత్రలో రాహుల్‌గాంధీ దృష్టికి వచ్చిన అన్ని సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. కాంగెస్ర్ పార్టీలో గెలిచి పార్టీమారిన వారిని 2024లో బొందపెడతామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దెదించేవరకు నిద్రపోమని అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక మాజీఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు ,కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చందా లింగయ్య, చందా సంతోష్‌కుమార్, డీసీసీబీ డైరెక్టర్ తుళూరి బ్రహ్మయ్య, ముత్తినేని సుజాత, కేవీ రావు, పుచ్చకాయల శంకర్, గాదే కేశవరెడ్డి, పీరినాకి నవీన్‌తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ముకుందా...ముకుందా...

## మణుగూరులో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్07:



మణుగూరు మండలంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని రామానుజవరం గ్రామం నందు శ్రీవేణుగోపాలస్వామి ఆలయం, మణుగూరు శ్రీవేణుగోపాల స్వామి ఆలయాల్లో భక్తులు శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల వద్ద అత్యంత ఉత్సాహంగా యువత ఉట్టికొట్టారు. మణుగూరు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని మణుగూరు ఓసీ మేనేజర్ బి. రాజేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ, కమిటీ సభ్యులు లక్కినేని నర్సయ్య, యలమాటి పూర్ణ, కొండేటి గురుమూర్తి, కందిమల్ల రామయ్య, కూచిపూడి బాబు, పోట్ల రామయ్య, కందుల వెంకటేశ్వర్లు, నెల్లూరి నర్సింహారావు, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

## - మణుగూరు పల్లెప్రగతి బాటలో జడ్పీటీసీ పోశం నర్సింహారావు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్07:



అన్ని వర్గాల అభ్యున్నతే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం అని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మున్సిపాలిటీ సుందరయ్య నగర్ గ్రామాలో నిర్వహించిన కేసీఆర్‌పల్లెప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పినపాక నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్ని రంగాల్లో అభివృద్ధిచేస్తున్నారని, నిరంతరం సీఎం కేసీఆర్ ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రవి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ రేగా

కరకగూడెం,ప్రభాతవార్త:



కరకగూడెం మండలం వెంకటాపురం పంచాయితీలోని పాపాయిగూడెం గ్రామానికి చెందిన పోలెబోయిన రవి ఇటీవల డెంగీ జ్వరంతో మృతిచెందాడు.ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు గురువారం మృతుడు రవి నివాసానికి వెళ్లి దశదిన కర్మలకు హాజరై మృతుడి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జయశంకర్ నగర్‌లో హెల్త్ క్యాంప్

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్07:



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని జయశంకర్‌నగర్‌లో హెల్త్ క్యాంపు నిర్వహించారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై డాక్టర్ శివకుమార్ అవగాహన కల్పించారు. తొలుత సుమారు 30 మంది రక్త నమూనాలు సేకరించారు. వరసగా మూడు రోజులు గ్రామంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పోశం నర్సింహారావు, సర్పంచ్ ముత్తయ్య, కోఆప్షన్ సభ్యులు జావీద్‌షాషా, సీహెచ్‌వో వుంకటేశ్వర్లు, లింగ్యానాయక్, రాంప్రసాద్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# వార్త ఎఫెక్ట్

## కోతకు గురైన బ్రిడ్జిని సందర్శించిన ప్రభుత్వ విప్ రేగా

కరకగూడెం,ప్రభాతవార్త:

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పెదవాగు పైగల కరకగూడెం చిరుమళ్ళ బ్రిడ్జి కోతకు గురికావడంతో రవాణా సౌకర్యంకు అంతరాయం కలిగింది.బుధవారం వార్త దిన పత్రికలో ఏజెన్సీప్రాంత ప్రజలకు తప్పని తిప్పలు అనే శీర్శికను ప్రచురించింది.స్పందించిన తెలంగాణ ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు స్థానిక అధికారులు,ప్రజా ప్రతినిదులతో కలిసి కోతకు గురైన ప్రాంతాన్ని గురువారం సందర్శించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి మరమ్మత్తులను త్వరలోనే ప్రారంభిస్తామని,ప్రజలకు కూడా రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.గతంలో ఏళ్లనాటి బ్రిడ్జి కళను సాకారం చేసింది తానేనని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఓరుగంటి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర

అశ్వాపురం,సెప్టెంబర్07,ప్రభాతవార్త.



ఎఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాహుల్‌గాంధీ భారత్ జోడో పాదయాత్ర వార్షికోత్సవం సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో మొండికుంట పంచాయతీలోని బీజీకొత్తూరు స్టేజీవద్ద నుండి జగ్గారం క్రాస్‌రోడ్డు వరకు చేపట్టిన పాదయాత్రలో బూర్గంపాడు మాజీ జెడ్‌పీటీసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టా విజయ్‌గాందీ పాల్గొన్నారు. బట్టా విజయ్‌గాంధీకి బీజీకొత్తూరు స్టేజీవద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు.బీజీ కొత్తూరు నుండి జగ్గారం క్రాస్‌రోడ్డువరకు మార్గమధ్యలోని సీతారామపురం,గొల్లగూడెం అశ్వాపురం ప్రజలకు అభివాదంచేస్తూ,కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ వివరిస్తూ పాదయాత్ర చేశారు.ఈ కార ్యక్రమంలో ఆళ్ళపల్లి మండల అధ్యక్షులు ముత్యం చారి,బట్టీలగుంపు సర్పంచ్ బట్టా సత్యనారాయణ,మల్లెలమడుగు ఎంపీటీసీ బేతం రామకృష్ణ,నాయకులు తూము వీరరాఘవులు, చాపా ముత్తయ్య,మిట్టకంటి సుధాకర్‌రెడ్డి,కాకా రాములు,బచ్చు వెంకటరమణ,కాళిదాసు,ఎస్‌కే మోసిన్,ఆటో నర్సింహారావు,చెంచల రాము,అనేకమంది కార ్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పాడ్య

అశ్వాపురం,సెప్టెంబర్07,ప్రభాతవార్త.



భారతీయ జనతా పార్టీ ఆశావహుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న నేపథ్యంలో అధిష్టానం ఆదేశిస్తే పినపాక, అశ్వారావుపేట నియోజకవర్గాలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధమని భారజల కర్మాగార ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు పాడ్య కేశవరావు గురువారం హైదరాబాద్‌లో తన బయోడేటాను అందజేశారు.

## బిఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం : ఎమ్మెల్యే హరిప్రియ



ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 7 ప్రబాతవార్త:

బిఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. గురువారం పట్టణంలోని 16,17,18,24 వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్బంగ పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేస్తు, మరోసారి బిఆర్ఎస్‌అధికారంలోకి వస్తే ఏలాంటి అభివృద్ధి చేస్తామో ప్రజలకు తెలియజేసారు. బిఆర్ఎస్ ఎదుగుదలను చూసి ఒర్వలేనని బిజెపి, కాంగ్రెస్‌లు కుమ్మక్కై కేసీఆర్‌ను ఓడించేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. ఏది ఏమైన ముచ్చటగ మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అదికారంలోకి తీసుకోని రావటంతో పాటు, ముఖ్యమంత్రి కేసీఆర్‌నడు మూడోసారి ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. ఇందుకు ప్రజలందరు సహకరించాల్సి న అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ జానీ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, పరుచూంరి వెంకటేశ్వర్లు, వార్డ్ కౌన్సి లర్లుగిన్నారపురజిల, పాబోలు స్వాతి, జేకే శ్రీను, వాంకుడోత్ తార, తదితరులు ఉన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



నడిగూడెం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలంలోని కేశవాపురం, కరివిరాల గ్రామాలలో గురువారం 46 మంది లబ్దిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. పేదల పక్షపాతి సీఎం కెసిఆర్ అన్నారు. పేదలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న క్రమంలో ముఖ్య మంత్రి కెసిఆర్ ఇళ్ల పట్టాలు మంజూరు చేసి వారి ఇబ్బందులను తీర్చా రన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం పూనుకుందన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించ డమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, ఆర్‌డివో సూర్యనారాయణ, సింగిల్‌విండో చైర్మన్ గోసుల రాజేష్, సర్పంచ్‌లు కలకొండ పుల్లమ్మ, దేవబత్తిని వెంకటనర్సయ్య, ఎంపిటిసి రణబోతు రమాదేవి, ఉపసర్పంచ్ కృష్ణ, టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాసరెడ్డి, పాలడుగు ప్రసాద్, పాతకొట్ల నాగేశ్వరరావు, మార్తి ఉపేందర్, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపిడివో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, ఆర్ఐ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

## ధరలను నియంత్రించడంలో పాలకులు విఫలం



నడిగూడెం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు గురువారం స్థానిక ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య పరిష్కారంలో పాలకులు విఫల మయ్యా రన్నారు. సామాన్యుల నడ్డి విరిచేలా నిత్యావసర వస్తువుల ధరలు పెంచారన్నారు. కార్పోరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేస్తున్నారని, రైతులకు రుణమాఫీ చేయడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలన్నారు.

## కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే



సతుపల్లి, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:

శ్రీ కృష్ణుడి జన్మదినం సందర్భంగా మండల కేంద్రమైన సత్తుపల్లి, మండల పరిధిలోని గంగారం గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి జవహర్‌నగర్‌లోని శ్రీ కృష్ణుడి దేవాలయం ఎదురుగా మరియు గంగారంలోని ప్రధాన రహదారి వద్ద ఉట్లు ఏర్పాటు చేసి ఉట్ల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని ఉట్టి కొట్టారు. ఈ కార్యక్రమంలో



మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మందపాటి శ్రీనివాసరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, టౌన్ అద్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, గంగారం గ్రామ శాఖ అధ్యక్షులు ఎం. వాసుదేవరావు, బీఆర్ఎస్‌న నాయకులు పాల్గొన్నారు.

## బాలయ్య మృతి కుటుంబానికి తీరని లోటు

అనంతగిరి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

మొండితోక బాలయ్య మరణం వారి కుటుంబానికి తీరని లోటని తెలంగాణ బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లెబోయిన అంజియాదవ్ అన్నారు. మండల పరిధిలోని వసంతాపురం గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన బాలయ్య పార్ి ్ధవదేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి దహన ఖర్చుల నిమిత్తం వారి కుటుంబానికి తక్షణ సాయంగా రూ. 5 వేలు నగదు అందజేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ బాలయ్య మరణం వారి కుటుంబానికి తీరని లోటని, కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోతే ఆ కుటుంబం పరిస్థితి ఎలా ఉంటుందో తనకు తెలుసునన్నారు. ఈ సందర్బంగా కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సంఘం నాయకులు కతిమాల వెంకన్న, మొక్క రమేష్, మొండితోక బాబు, రాములు, నెమ్మాది నాగేశ్వరరావు, నెమ్మాది శ్రీను, మొండితోక వెంకటేశ్వర్లు, ప్రవీణ్, బాబు తదితరులు ఉన్నారు.

## బాలయ్య కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి

అనంతగిరి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

మొండితోక బాలయ్య మరణం వారి కుటుంబానికి తీరని లోటని గుండు సురేష్, ఇరుగు సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని వసంతా పురం గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన బాలయ్య పార్ధీవదేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి అనంతరం వారు మాట్లా డుతూ బాలయ్య మరణం వారి కుటుంబానికి, కార్మిక సంఘానికి తీరని లోటని, కుటుంబంలో పెద్ద దిక్కు కోల్పోతే ఆ కుటుంబం పరిస్థితి ఎలా ఉంటుందో తెలిసిన వ్యక్తులమని బాలయ్య కుటుంబం అత్యంత నిరుపేద కుటుంబమన్నారు.

వారి కుటుంబాని ్న ఆదుకోవాలి ్సన భాద్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. అనంతరం వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి కార్మిక సంఘం తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దహన సంస్కారాల నిమిత్తం రూ. 10 వేలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్మిక కుటుంబానికి రూ. 5 లక్షల ఇన్స్యూరెన్స్ ఇసా ్తమని ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. వెంటనే ప్రభుత్వం అమలు చేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వారి వెంట వివిధ గ్రామపంచాయితీల కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త



## బిజేపి, బీఆర్ఎస్‌లను గద్దెదింపటమే కాంగ్రెస్ లక్ష్యం



ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 7 ప్రబాతవార్త:

ప్రజా వ్యతిరేక పాలననడు సాగిస్తున్న కేంద్రంలోని బిజేపిని, రాష్ట్రంలోని బిఆర్ఎస్‌నడు గద్దెదింపటమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని భద్రాద్రి-కొత్తగూడెంజిల్లా జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, గుగులోత్ రవి అన్నారు. రాహుల్‌గాంధీ హత్‌సేహత్ జోడో యాత్రం నిర్వహించి నేటికి సంవత్సరం పూర్తి అయిన సందర్బంగ గురువారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఆదేశానుసారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. రాహుల్ గాంధీ నిర్వహించినఈ దేశవ్యాపిత యాత్రతో కాంగ్రెస్‌కి కొత్త జోష్ వచ్చిందన్నారు. ఈ యాత్ర మూలనానే నాలుగ నెలల క్రితం జరిగిన కర్ణటక ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించిందన్నారు. అదే స్పూర్తితో త్వరలో తెలంగాణలో జరిగే ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ విజయం సాదించటం కాయమన్నారు. కేంద్రంలో బిజేపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనతో విసుగు చెందిన ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచుస్తున్నరన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన ఈ రెండు పార్టీలు ఇంటికి పంపించటం కాయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టన, మండల కాంగ్రెస్ అధ్యక్షులు డానియల్, సైదులు, జాఫర్, ఐజాక్, హరికృష్ణ, సైదమ్మ, వేణు, లక్ష్మణరావు, మహబూబ్, బోళ్ళ సూర్యం, సాంబమూర్తి, శ్రీను, చెంచమ్మ, సర్పంచ్ స్వాతి, మండల రాము, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంవీటీసీలో కాంట్రాక్టు ఉద్యోగుల నియామకం రద్దు చేయాలి

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 7 ప్రబాతవార్త:



ఎంవీటీసీలో కాంట్రాక్టు ఉద్యోగులను నియమించాలనే యాజమన్యా ఆలోచన తక్షణమే విరమించుకోవాలని ఏఐటీయుసీ అనుబంధ సింగరేణి కాలరీవర్కర్స్ యూనియన్ డీప్యూటి ప్రధాన కార్యదర్శి సారయ్య, బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్ యజమాన్యాన్ని డిమాండ్ చేస్తుననట్లు గురువారంవారు సంయుక్తంగ విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నరు. ఆనార్యోగంతో విధి నిర్వహణలో ఇబ్బందులు పడుతున్న మైనింగ్ స్టాప్‌ను ఈ ఎంవీటీసీకేంద్రాల్లో వినియోగించుకోవచ్చాన్నారు. అన్ని విభాగాల్లో కాంట్రాక్టు ఉద్యోగులను తీసుకుంటే సంస్థ మనుగడ ప్రశ్నార్థంగ మారుతుందన్నారు. ఈ సర్క్యులరవెనక గుర్తింపు సంఘం హస్తం ఉండి ఉంటుందన్నారు. ఇప్పటి వరకు ఈ సమస్యపై గుర్తింపు సంఘం నేరు మెదపకపోవటే వారీ అంగీకారానికి నిదర్శనమన్నారు. తక్షణమే యజమాన్యాం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ప్రత్యేక పోరాటాలు చేయాల్సి వస్తుందన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

మరిపెడ, సెప్టెంబర్07, ప్రభాతవార్త

మరిపెడ మున్సిపాలిటి కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల చిన్నారులు గురువారం శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకొని చిన్నారులు శ్రీకృష్ణునిగా, గోపిక వేషాధారణలతో అలరించారు. శ్రీకృష్ణుని ప్రతిమను ఉయ్యాలలో ఉంచి శ్రీకృష్ణునికి ఇష్టమైన పాలు, వెన్న, అటుకులు, బెల్లం, నైవేద్యంగా సమర్పించి ఉయ్యాలలో ఊపుతూ పాటలు పాడుతూ అందరిని ఆకర్షించారు. శ్రీకృష్ణుని వేషంలో చిన్నారులు ఉట్టికొట్టి ఆనందంగా గంతులు వేశారు. మున్సిపాలిటి కేంద్రంలోని రామాలయంలో యాదవులు పుణ్యస్నానాలు ఆచరించి దేవాలయాలకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఉట్టికొట్టారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ పాఠశాలల విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యకలాపాలను నిర్వహించారు.

# తుమ్మలకు మద్దతుగా చౌదరి సంఘం ఏకగ్రీవ తీర్మానం



**దమ్మపేట ఏజెన్సీ, ప్రభాతవార్త:** సీనియర్ నాయకులు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీసుకునే నిర్ణయానికి మద్దతు పలుకుతూ దమ్మపేట మండలం చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఏకగ్రీవ తీర్మాణం చేయడం జరిగింది. ఆ సంఘం సమావేశం మండలంలోని మందపల్లి చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో గురువారం ఆ సంఘ గౌరవ అధ్యక్షులు గడ్డిపాటి సత్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ 40 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన అభివృద్ధి ప్రధాత,మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో విశేష అభివృద్ధికి కృషి చేశారని, అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మారు మూల ప్రాంతాలను అభివృద్ధి చేసిన ఘనత తుమ్మలకే ఉందన్నారు. తుమ్మల ఏనాడు తన స్వలాభం కోసం రాజకీయాన్ని వాడుకోలేదని, అందుకే తుమ్మలకు అన్ని ప్రాంతాల ప్రజలు మద్దతు తెలుపుతున్నారు. 40 సంవత్సరాల రాజకీయాలలో అవినీతి మచ్చ లేని గొప్ప నాయకుడని, అటువంటి తుమ్మలకు బీఆర్ఎస్ పార్టీ టికెట్టు ఇవ్వకుండా మోసం చేసినందుకు ప్రజలందరూ తుమ్మలకు స్వచ్ఛంధంగా మద్దతు తెలియజేస్తున్నారన్నారు. రాజకీయంగా, తుమ్మల తీసుకునే నిర్ణయానికి తెలంగాణ రాష్ట్రంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు, అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని ఆయన తీసుకునే నిర్ణయానికి చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ కట్టుబడి ఉంటుం దని, తుమ్మల పోటీ చేసే నియోజకవర్గంలో ఆయన గెలుపుకు కృషి చేయడమే కాకుండా, బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని ఏకగ్రీవంగా తీర్మాణించారు . ఈ సమావేశానికి పలు గ్రామాల నుండి ఆ సంఘం ముఖ్య నాయకులు తరలి వచ్చారు. ఈ సమావేశంలో మండల బాధ్యులు పోతినేని శ్రీరామ వెంకట్రావు, వజ్జా శ్రీనివాసరావు, వంకా శ్రీనివాసరావు, గడ్డిపాటి బాబు, పారుపల్లి భద్రం, మైనంపల్లి శ్రీనివాసరావు, మోహన్, అప్పారావు, కృష్ణారావు, దొడ్డా సత్యం, కిషోర్, బాబ్జీ, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే నెంబర్‌వన్‌గా తెలంగాణ రాష్ట్రం:ఎమ్మెల్సీ మధు



**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంను దేశంలోనే నెంబర్‌వన్‌గా ఉంచేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ విశేషమైన కృషి చేస్తున్నారని ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు పేర్కొన్నారు. గురువారం అశ్వారావుపేట విచ్చేసిన ఆయన స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ముందుగా అశ్వారావుపేట బిఆర్ఎస్ అభ్యర్థిగా మెచ్చా నాగేశ్వరరావు పేరు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి మెచ్చా విశేషంగా కృషిచేస్తున్నారని ఆయనను మరోసారి గెలిపించుకోవాలన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతుందని ఈ క్రమంలో దేశం చూపు రాష్ట్రంవైపు చూస్తుందన్నారు. అమెరికా స్థాయిలో హైదరాబాద్‌ను కెసిఆర్ అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ నాయకులు ఏవో ప్రగల్భాలు పలుకుతున్నారని అవి కాంగ్రెస్ అధికారంలో ఉన్న నాలుగు రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కనీసం పింఛను రూ.4వేలు ఇస్తున్న దాఖలాలు లేవన్నారు. దేశంలోనే జరిగిన అనేక అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా కాంగ్రెస్ ఉందన్నారు. కొందరు అసెంబ్లీ గేటు దాటనివ్వమని శపధాలు చేస్తున్నారని కాని వారు అసెంబ్లీకి వెళ్ళాలి కదా అని చురకంటించారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావుతో నాకు ఎలాంటి విభేదాలు లేవని తుమ్మల విషయం ఇప్పుడు ముఖ్యమంత్రి కెసిఆర్ పరిధిలో ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ మరలా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జోడో యాత్రకు ఏడాది పూర్తి - దమ్మపేటలో సంబురాలు





**దమ్మపేట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా దమ్మపేటలో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నాయి. నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో దాదాపు 100 బైక్‌లతో గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం జారె మాట్లాడుతూ రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకూ జోడోయాత్ర నిర్వహించారన్నారు. రానున్నది ఇందిరమ్మ రాజ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పానుగంటి సత్యం, సత్యప్రసాద్, నాయుడు శ్రీను, చామర్తి గోపిశాస్త్రి, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, కక్కిరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేసిన సున్నం నాగమణి:

భారత్ జోడో యాత్ర మొదటి వార్షికోత్సవం జరుపుకుంటున్న నేపద్యంలో టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేశారు. దాదాపు 145 రోజులు 12రాష్ట్రాల్లో 4081కిలోమీటర్‌ల మేర రాహుల్ గాంధీ నిర్వహించిన పెద్ద యాత్ర దేశంలో ఏ ఒక్క నాయకుడు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి సత్యప్రసాద్, తాండ్ర ప్రభాకర్, వనమా గాంధీ, చీకటి శ్రీనివాస్, అహ్మద్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన





**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** మండల కేంద్రం అశ్వారావుపేటలోని నందమూరి కాలనీలో గురువారం అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ పనులకు భూమిపూజ చేయడం జరిగింది. ఈ శంకుస్థాపన వేడుకకు స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని పూజా కార్యక్రామలు నిర్వహించారు. శ్రీ ధర్మ శాస్త్ర చారిటబుల్ ట్రస్ట్ వారిచే శ్రీశ్రీశ్రీ పూర్ణ పుష్కలాంబ సమేత హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం యొక్క శంకుస్థాపన పూజలు ఉన్ని కృష్ణన్ సంబూద్రి, మేదూరి సాంబశివప్రసాద్ ల సారధ్యంలో జరిగాయి. భక్తులు అనేక మంది పాల్గొని పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంల వేలూరి సుబ్రహ్మణ్యం, డిఎస్పీ వెంకటేష్, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, సత్యవరపు సంపూర్ణ, యుఎస్ ప్రకాషరావు, పట్టణానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.




## కెసిఆర్, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**దమ్మపేట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావుల చిత్రపటాలకు గురువారం పాలాభిషేకం నిర్వహించారు. మందలపల్లిలో బిటి రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరి చేసిన నేపథ్యంలో గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రజలు పాలాభిషేకం చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా



**దమ్మపేట, ప్రభాతవార్త:** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించి కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిత్యావసర ధరలు విపరీతంగా పెంచిందని పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కూలీలకు రోజు కూలి రూ.600లు ఇవ్వాలని, గ్యాస్ బండ రూ.500లకే ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డ లక్ష్మినారాయణ, అప్పారావు, శోభన్‌బాబు, వీరయ్య, ధర్మయ్య, గోపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## అద్దెకు వ్యవసాయ పనిముట్లు



**అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** ఐకెపి ఆధ్వర్యంలో రైతులకు అద్దెకు అందించే వ్యవసాయ పనిముట్లను ఏర్పాటు చేశారు. గురువారం స్థానిక ఐకెపి కార్యాలయం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు వీటిని ప్రారంభించారు. రైతులకు అందుబాటులో ఉండే విధంగా పలు రకాల వ్యవసాయ పనిముట్లు పామాయిల్ గెలలు కోసే గెడలు, మట్టలు కేసేవి, కలుపు నివారణ పరికరాలు, గ్రాస్ కట్టర్, మొక్కలు వేసుకునే యంత్రం తదితర పరికరాలను దాదాపు రూ.12.23లక్షలతో అందుబాటోలోకి తీసుకురావడం జరిగిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి ఎపిఎం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో రామ్మూర్తినాయక్ హాత్ సే హాత్ సంఘీభావ యాత్ర

**వైరా, సెప్టెంబర్07, ప్రభాతవార్త:**

అఖిల భారత కాంగ్రేస్ కమిటీ మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధి చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర మొదటి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సంఘీభావంగా వైరాలో టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రకు ముఖ్య అతిధిగా వైరా నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ నాయకులు టిపిసిసి సభ్యులు ధరావత్ రామ్మూర్తినాయక్ పాల్గొన్నారు. ఈ సంఘీభావ యాత్ర వైరా మండల కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన యాత్రకు మహిళా కాంగ్రేస్ నాయకులు ధరావత్ రామ్మూర్తినాయక్‌కు తిలకం దిద్ది హారతి ఇచ్చి సంఘీభావ యాత్రను ప్రారంభించారు. ఈ యాత్రలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ, క్రాస్ రోడ్డు నందు భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధి విగ్రహాలకు పూలమాలలు వేసి స్థానిక క్రాస్ రోడ్డు వరకు సంఘీభావ యాత్ర నిర్వహించి వైరా నియోజకవర్గ ప్రజలు రాహుల్‌గాంధికి అండగా



ఉండాలని యాత్రను కొనసాగించారు. యాత్రలో కాంగ్రేస్ పార్టీ, కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం స్థానిక క్రాస్ రోడ్డు నందు నిర్వహించి సంఘీభావ యాత్ర సభలో ధరావత్ రామ్మూర్తినాయక్ మాట్లాడుతూ భావిభారత ప్రధాని రాహుల్‌గాంధి ఇదే రోజు గత సంవత్సరం తమిళనాడులోని కన్యాకుమారి నుండి భారతదేశ సరిహద్దు కాశ్మీర్ రాష్ట్రం వరకు దాదాపు నాలుగు వేల కిలోమీటర్లు ఎంతో ఉత్సాహంతో దేశంలోని వివిధ వర్గాల ప్రజల సమస్యలను వింటూ వారికి భవిష్యత్తులో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే కాంగ్రేస్ పార్టీ



ఏ విధంగా అండగా ఉంటుందో చాలా ఓర్పుతో పాదయాత్ర నిర్వహించారని కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాహుల్‌గాంధిని ఆదర్శంగా తీసుకొని రానున్న ఎన్నికల్లో ఇటు రాష్ట్రంలో అటు దేశంలో కాంగ్రేస్ పార్టీని అధికారంలో తీసుకొని రావాలని ఆయన పేర్కొన్నారు. ఈ సంఘీభావ యాత్రలో టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, రాష్ట్ర మహిళా కాంగ్రేస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఉప్పెర్ల ఆనందప్రసాద్, కట్ల సంతోష్, కట్ల నాగరాజు, రేచర్ల నాగేశ్వరరావు, నంద్రు నాగరాజు, గుత్తికొండ వీరబాబు, పాణ్యం భాస్కర్, కట్ల సాయికిరణ్, గుత్తా సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ పాదయాత్రకు సంవత్సరం పూర్తి

**కారేపల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :**

భారత జూడో యాత్ర సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో కారేపల్లిలో సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్ నుంచి ప్రధాన వీధుల్లో కాంగ్రెష్ నేతలు పాదయాత్రతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర పీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల నేతలు మాట్లాడుతూ.... దేశం కోసం రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు సుమారు



4000కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించారని చెప్పారు. దేశంలోని వివిద వర్గాల ప్రజల సమస్యలను వింటూ వారికి భవిష్యత్తులో కాంగ్రెష్ పార్టీ అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా అండగా ఉంటుందో చాలా ఓర్పుతో పాదయాత్ర నిర్వహించారని కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు రాహుల్‌గాంధీని ఆదర్శంగా తీసుకొని రానున్న ఎన్నికల్లో ఇటు రాష్ట్రంలో అటు దేశంలో కాంగ్రెష్ పార్టీని అధికారంలో తీసుకొని రావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అద్యక్షులు వాంకుడోత్ గోపాల్‌నాయక్, సురేందర్, మణియర్, సముద్రాల వీరన్న, ఎస్‌కె అప్సర్, మజీద్‌పాషా, చలు వీర:భద్రం, భూక్యా బాలు, వాంకుడు రవి, ఈసాల ఛాయాదేవి, తాడువాయి రాములు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోళ్ళ రమేష్, సంగు సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మద్దులపల్లిలో కాంగ్రెస్ పాదయాత్రకు అపూర్వ స్పందన

రాహుల్‌గాంధీ జోడో యాత్రకు సంఘీభావం

**కామేపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం మద్దులపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పాదయాత్రకు అపూర్వ స్పందన లభించింది. ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన జూడో యాత్రకు ఏడాది పూర్తి అయిన సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, యువజనులు, రైతులు మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహంకు పూలమాలలు వేసి అక్కడ నుండి పాదయాత్రను లాలియాతండా దగ్గర అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహనికి కూడా పూలమాలలు వేశారు. పాదయాత్రతో హస్తం శ్రేణులు ప్రధాన రహదారిపై కధం తొక్కారు. మహిళలు ఆనందోత్సహంతో కోలాట ప్రదర్శన నిర్వహించారు. కాంగ్రెస్ నినాదాలతో హోరెత్తించారు. గ్రామ, మండల కాంగ్రెస్ కమిటీ



ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, పింజరమడుగు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చల్ల మల్లయ్య, లాలీయా తండా సర్పంచ్ మాలోత్ రామచందర్, ఉప సర్పంచ్ భూక్యా సునీత శ్రీరాములు, బాసిత్‌గనర్ సర్పంచ్ బాలు, రాము, శ్రీను, ఉపేందర్, సిరిపురపు రవి, వెంకటేశ్వర్లు, వీరస్వామి, కోటయ్య, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆలోతు మోహన్, సుంకిరెడ్డి దామోదర్‌రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కుమార్, వెంకటేష్‌నాయక్, గోవింద్రాల యువజన నాయకుడు మాలోత్ బావుసింగ్, వార్డు మెంబర్ నల్లమోతు వెంకటనర్సయ్య, బాబు, బాలు, కీసర నర్సింహారెడ్డి, చామంతుల విశ్వనాధం, గాడిపెళ్ళి నర్సయ్య, సైదులు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, కన్నబోయిన శ్రీనివాస్, వీరన్న, వట్టి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కెటిఆర్‌ను కలిసిన మదన్‌లాల్


**వైరా, సెప్టెంబర్07, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఐటి అండ్ పురపాలక శాఖామంత్రి కల్వకుంట్ల తారక రామారావు విదేశి పర్యటన ముగించుకొని హైదరాబాద్ వచ్చారు. ఈ సందర్భంగా వైరా నియోజ కవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి బానోతు మదన్‌లాల్ గురువా రం రాష్ట్ర రవాణా శాఖామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి మంత్రి కెటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.






# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**కారేపల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :**

కృష్ణాష్టమి వేడుకలు మండలంలో గురువారం యాదవులు ఘనంగా నిర్వహించారు. శ్రావణ బహుళ అష్టమినాడు శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురష్కరించుకొని ప్రపంచ వ్యాప్తంగా వేడుకలు జరుపుకుంటున్న విషయం తెలిసింది. ప్రతి దేశావతారాల్లో కృష్టావతారం ఒకటిగా చెప్పుకుంటారు. భక్త కోటిని పులకింపజేసే పర్వదినాలలో కృష్టాష్టమి విశిష్టమైనది. కృష్ణావతారం అంటే ప్రేమ, ప్రేమయే దైవం జగమంతా ప్రేమమయం. జనులను ప్రేమతో బ్రోచేందుకు భగవానుడు ప్రేమ స్వరూపుడై మానవావతారం ఎత్తాడని భక్తులు విశ్వసిస్తారు. శ్రీకృష్ణాష్టమిని పురష్కరించుకొని సింగరేణి మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో వేడుకలను చిన్నారులు కృష్ణుని వేషధారణలో చూడముచ్చటగా ఉన్నారు. ఆయా పాఠశాలల యాజమాన్యాలు కృష్ణాష్టమి ప్రాధాన్యతను తెలియచేయగా విద్యార్ధులు కృష్ణులు, గోపికల వేషధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్ధులు పోటిపడి ఉట్టికొట్టే వేడుకల్లో పాల్గొని సందడి చేశారు.

# నియోజకవర్గ స్థాయి సమావేశానికి తరలిరండి

**కారేపల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :**



వైరా నియోజకవర్గస్థాయి సమావేశం శుక్రవారం వైరాలో నిర్వహిస్తున్నందున ప్రజా ప్రతినిదులు నేతలు హాజరు కావాల్సిందిగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి పార్టీ కార్యాలయంలో గురువారం మాట్లాడుతూ... వైరా వ్యవసాయ మార్కెట్ నందు శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ నాయకత్వంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈసమావేశానికి సింగరేణి మండల ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, పార్టీ శ్రేణులు, ఎమ్మెల్యే అభిమానులందరు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ కోరారు.

# వైరా ర్యాలీలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నేతలు



**కారేపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :**

గత సంవత్సరం జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రాహుల్‌గాంధీ జూడో యాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ప్రారంభించిన రోజును పురష్కరించుకొని గురువారం వైరాలో జరిగిన కాంగ్రెస్ ర్యాలీలో సింగరేని మండల కాంగ్రెష్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ నాయకులు ధరావత్ రామ్మూర్తినాయక్, టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షులు పగడాల మంజుల, ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బోళ్ళ రమేష్, మాజీ సర్పంచ్ భద్రునాయక్, ఓం ప్రకాష్‌బాబు, నర్సింహారావు, వీరన్న, భూక్య బాలు, లకావత్ రాజేష్, మూడు సంజునాయక్, రవి, రాజేష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలి: కాపా



**తల్లాడ, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త**
రాహుల్‌గాంధి చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర గురువారం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా తల్లాడలో కాంగ్రెస్ శ్రేణులు జెండాలు చేతపట్టి నినాదాలు చేసుకుంటూ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. సంభాని చంద్రశేఖర్ ఆదేశాల మేరకు కార్యక్రమం చేపట్టినట్లు మండల అధ్యక్షుడు కాపా సుధాకర్ తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయం అని, ప్రతి కార్యకర్త కాంగ్రెస్ గెలుపు కోసం కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి, ఐఎన్‌టియూసి అధ్యక్షుడు చిత్తలూరి రమేష్, తల్లాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, గుండ్ల వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కటికి కిరణ్, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భుక్యా అంజయ్య, ఎల్ఎస్‌పిఎస్ అధ్యక్షులు దశరధ్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్ళ వెంకటేశ్వర్లు, బీసీ సెల్ అధ్యక్షులు రాఘవ, మైనార్టి సెల్ నాయకులు షేక్ జమాల్, కాపా శ్రీనివాసరావు, కాపా వీరభద్రరావు, జోసెఫ్, షేక్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

## ఏడాది గడిచిన భారత్ జోడో యాత్ర

**సత్తుపల్లి, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:**
భావి భారత ప్రధాని, ఏఐసీసీ నేత, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర దేశాన్ని ఐక్యం చేయడం కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రూ. 4 వేల కి. మీటర్లు పూర్తి చేసి ఏడాదికాలం పూర్తయిన సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ,





జిల్లా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో గురువారం
కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటూరి మానవతారాయ్, ఐ ఎన్‌టీయూసీ సెంట్రల్ నాయకులు రావి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, డా. రాఘమయి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ నున్నా రామకృష్ణ, ఐఎన్‌టియుసీ కొత్తగూడెం సింగరేణి ఏరియా కార్యదర్శి నరుకుళ్ల అప్పారావు, టిపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అనుచరులు మండల పట్టణ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, కొర్రపాటి సాల్మన్ రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట రాజేష్, టీపీసీసీ ఎన్నికల ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు కొండూరు సుధాకర్, గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి,
కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, మలిరెడ్డి పూర్ణ చంద్రారెడ్డిల ఆధ్వర్యంలో వేరు వేరు గా సత్తుపల్లి పట్టణంలో పాద యాత్రలు, ప్రదర్శనలతో భారీ ర్యాలీ చే యడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఆ పార్టీ నాయకులు జోహార్లు అర్పించారు. అక్కడి నుండి కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ జెండాలు చేబూరి రాహుల్‌గాంధీ జిందాబాద్, దేశకి నేత రాహుల్ గాంధీ అంటూ నినాధాలు చే స్తూ బీఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి పూల మాలలు నివాళులు అ ర్పించారు. అనంతరం అక్కడి నుండి రింగ్ సెంటర్ మీదుగా బాలాజీ థియేటర్ వరకు వెళ్లి తిరిగి బోష్ బొమ్మ విగ్రహం వద్దకు చేరుకున్నారు. నాడు కాంగ్రెస్ యువ నేత రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా దేశాన్ని కులమతాలకు అతీయుతంగా ఐక్యం చేయాలనే ఉద్దేశంతో భారత్ జోడో యాత్ర పేరుతో కన్యాకుమారి నుండి ప్రారంభమై 12 రాష్ట్రాలలో, 75 జిల్లాలో, 76 పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో 4081 కి. మీటర్లు



ఈ జోడో యాత్రను కాశ్మీర్ వరకు కొనసాగి ఏడాది పూర్తయిన సందదర్భంగా ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు సత్తుపల్లిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. 4 వేల కి.మీటర్లు పాదయాత్ర చేసి రాహుల్ గాంధీ చరిత్ర సృష్టించారని, పేద ప్రజల కోసం తమ జీవితాలను త్యాగం చేసిన గాంధీలను భూమి, ఆకాశాలు ఉన్నంత వరకు మనం కాపాడుకోవాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నాం

## ఓసీ గనులలో నిలిచి పోయిన బొగ్గు ఉత్పత్తి

# 1 లక్షా 80 వేల ఓబి, 47 వేల టన్నుల బొగ్గుకు బ్రేక్

**సతుపల్లి, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:**
ఖమ్మం జిల్లా సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు, కిష్టారం ఓపెన్‌కాస్టు గనులలో వర్షం ప్రభావం మూలంగా
గనులలోకి నీరు చేరడంతో గురువారం బొగ్గు ఉత్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్ప పీడన ద్రోణి ప్రభావంగా బుధవారం సాయంత్రం నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా జేవీఆర్ ,కిష్టారం ఉపరితల గనులలో నీరు చేరడంతో 47 వేల టన్నుల బొగ్గు వెలికి



తీయడానికి అంతరాయం కలుగగా, 1 లక్షా 80 వేల క్యూ.మీటర్ల మట్టి తవ్వకాలు (ఓబి) నిలిచిపోయాయి. ఈ వర్షం ప్రభావంగా ఓసీ లోని రోడ్లన్నీ బురదమయం కావడంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ప్రతి రోజు జేవీఆర్ ఓసీలో 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి మరియు 1 లక్షా 40 వేల క్యూ. మీటర్ల మట్టికి మరియు కిష్టారం ఓపెన్ కాస్టులో రోజుకు 7 వేల బొగ్గు ఉత్పత్తి తీయాల్సి ఉండగా, 40 వేల క్యూ. మీటర్ల మట్టి తవ్వకాలకు తీవ్ర ఆటంకం ఏర్పడినట్లు ఓసీ అధికారులు పేర్కొంటున్నారు. వర్షం ప్రభావం పై ఓసీలలో చేరిన నీటిని సింగరేణి అధికారులు పైప్‌ల ద్వారా బయటకు మళ్లించే కార్యక్రమంలో నిమఘ్నమయ్యారు.

## 108వాహనమే ప్రసూతి గది

**మరిపెడ, సెప్టెంబర్07, ప్రభాతవార్త**
మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన చింత శ్వేత గురువారం పురిటినొప్పులతో 108వాహనానికి ఫోన్‌చేయగా వెంటనే స్పందించిన తొర్రూరు 108వాహనం సంఘటనా స్థలానికి చేరుకొని బాధితురాలిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో నొప్పులు అధికం కాగా 108 లోనే శ్వేత మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి,బిడ్డ క్షేమంగా ఉన్నట్లు తెలిపారు.




## తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్‌లో కోటగిరి ఎంపిక

**తల్లాడ, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో హకీంపేటలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్స్‌లో స్థానిక బాలభారతి విద్యాలయంకు చెందిన ఐదో తరగతి విద్యార్థి కోటగిరి హితేష్ శ్రీరంగ అర్హత సాధించాడు. హితేష్ శ్రీరంగ దివంగత కోటగిరి రంగారావు మనుమడు. చిన్నతనం నుంచి క్రీడల్లో రాణించటంతో తండ్రి ప్రవీణ్ ప్రోత్సహించారు. కోటగిరి రంగారావు జీవించిఉంటే ఎంతో సంతోషపడేవారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్, కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ అభినందించారు.

## హకీంపేట క్రీడా పాఠశాలకు విద్యార్థులు ఎంపిక

**కల్లూరు, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత క్రీడా ప్రమాణాలు కలిగినటువంటి హకీంపేట క్రీడా పాఠశాల హైద్రాబాద్ నందు ఇక్కడ నాల్గవ తరగతి నుంచి ఇంటర్ వరకు పూర్తిగా ఉచిత విద్య వసతి క్రీడలలో నాణ్యమైన శిక్షణ తెలంగాణ ప్రభుత్వం అలాగే భారతదేశ ప్రభుత్వం కూడా ఈ పాఠశాలను ఎంపిక చేశారు. ఈ పాఠశాలకు కల్లూరు నుండి ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. కె. పృధ్వి, జి. కుశాల్, బి. షైన్, ఎం. ఉమామహేశ్వరి, మోక్షిత్ వీర్ తో పాటు మొత్తం ఖమ్మం జిల్లా నుండి 32 మంది విద్యార్థులు క్రీడా పాఠశాల ఎంపికల్లో పాల్గొనగా అందులో 14 మంది విద్యార్థులు ఖమ్మం జిల్లా నుండి ఎంపికయ్యారు. వీరిని సీనియర్ వ్యాయయా విద్యా శిక్షకులు పసుపులేటి వీర రాఘవయ్య, పివి సత్యనారాయణరెడ్డి, వ్యాయామఉపాధ్యాయులువై. రజిత అభినందించారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎత్తు స్టూళ్ళ పంపిణి

**కల్లూరు, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త**
కల్లూరు శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు దారా సురేష్ ఆధ్వర్యంలో బుధవారం ఎత్తు స్టూళ్ళు పంపిణీ




చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు కూర్చోవటానికి ఉపయోగపడే రూ. 5 వేలు విలువగల స్టూళ్ళను క్లబ్ ప్రెసిడెంట్ దారా సురేష్ ఆర్థిక సహాయంలో ఆలయ కమిటి చైర్మన్ గుర్రం శ్రీనివాసరావు సమక్షంలో గుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జెర్సీ చలువాది నగేష్, ప్రెసిడెంట్ దారా సురేష్, సెక్రటరి అప్పలనాయుడు, ట్రెజరర్ రాయల సత్యనారాయణ, దారా మీనాక్షి, ఆలయ కమిటి వైస్ చైర్మన్ గుండ్ల కృష్ణయ్య, అయ్యారపు నరేంద్ర, పూజారి రామాచార్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**కల్లూరు, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త**
కల్లూరులోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో సాయిబాబా దేవాలయంలో కృష్ణాష్టమి పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సాయంత్రం సమయంలో వేణుగోపాలస్వామి దేవాలయంలో ఉట్టి కొట్టే కార్యక్రమంలో భక్తులు అధికంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ గుర్రం వెంకటేశ్వరరావు, అర్చకులు రామాచార్యులు, ఆలయ కమిటి సభ్యులు గోపికృష్ణ, ఉపేంద్ర, పర్యవేక్షకులు ఎస్‌విడి ప్రసాద్‌లతో పాటు సాయిబాబా దేవాలయంలో బాలాజీ, బలరాం, భక్తులు, ఆలయకమిటి వారు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి విస్తృత పర్యటన

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:**
పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి గురువారం నేలకొండపల్లి మండలం లోని వివిద గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా చెరువుమాధారం గ్రామ సర్పంచ్ ఈవూరి సుజాత, శ్రీనివాసరెడ్డిల కుమార్తె వివాహ వేడుకలకు ఆయన హజరై నూతన వధూవరులు కిరణ్మయి, చరణ్‌రెడ్డి దంపతులను ఆశీర్వదించారు. అలాగే, కోదాడ సమీపంలోని ద్వారకుంట లోని సాయిగార్డెన్స్ నందు బుద్దారం గ్రామంకు చెందిన షేక్.కైరుల్లా, జాన్‌బీ దంపతుల కుమారుడి వివాహ వేడుకలకు ఆయన హజరై నూతన వధూవరులు మదార్‌సాహెబ్, నాజినీన్‌తబసుం దంపతులను ఆశీర్వదించారు. అనంతరం, కట్టుకొమ్ముతండాలో మేరమ్మతల్లి, బొడ్రాయి భూమి పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, పైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్‌ల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, మండల బిఆర్ఎస్ కార్యదర్శి యెన్నబోయిన శ్రీను, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, కొండాకనకప్రసాదు, నంబూరి సత్యనారాయణ, పేరాల గాంధీ, పగిడికత్తుల రాంబాబు, నల్లాని మల్లిఖార్జునరావు, నేరెళ్ళ నర్సింహారావు, సామినేని వాసు, గారపాటి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నిర్ణయించిన వ్యక్తికే మా మద్దతు

### తుమ్మల వర్గం నాయకుడు బానోతు పంతులునాయక్ వెల్లడి



**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త**
పాలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లో మంత్రిగా పనిచేసిన తుమ్మల నాగేశ్వరరావు వెంట కలిసి తాము పని చేసామని, ఇప్పుడు తుమ్మల కాంగ్రెస్ పార్టీ వైపు వెళుతున్నారన్న వచ్చిన సమాచారం మేరకు బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలేరు అసెంబ్లీ సీటు కందాళ ఉపేందర్‌రెడ్డి ప్రకటించడంతో పాలేరులో ఆయన గెలుపుకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని మండల బీఆర్ఎస్ నాయకులు. మాజీ సర్పంచ్ బానోత్ పంతులు నాయక్ తెలిపారు. గురువారం పాతర్లపాడులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... తుమ్మల నాగేశ్వరరావు వెంట సుమారు 25సంవత్సరాలు తమ ప్రయాణం నడిచిందని కానీ ఆయన నమ్ముకున్న వ్యక్తులను పట్టించుకోకుండా వేరే పార్టీ వారిని అక్కున చేర్చుకొని వారికి మద్దతు ఇచ్చారని నమ్ముకున్న వాళ్ళను ఆయన మోసం చేశారని విమర్శించారు. మరో మూడు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగ నున్న పాలేరులో కందాళ ఉపేందర్‌రెడ్డి గెలుపునకు అహర్నిశలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆంజనేయులు కొవ్వూరి సత్తిరెడ్డి, అచ్చ వీరభద్రం, ఎస్‌డి అలీ, ఎస్ లాలు తదితరులు పాల్గొన్నారు.

# న్యూలక్ష్మీపురంలో రెండో విడత గొర్రెలు పంపిణీ



**ముదిగొండ, ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాల్లో గొర్రెల పంపిణీ ఒకటి. దీని కింద గొల్ల కురుమలకు గొర్రెలను పంపిణీ చేస్తోంది. కేసీఆర్ సర్కారు నేటి నుండి 2వ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టబోతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముదిగొండ మండల పరిధిలోని న్యూలక్ష్మీపురం గ్రామంలో 2వ విడత గొర్రెల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డా॥ పి అశోక్, భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు గౌడ్, ఎంపీటీసీ నానబాల కిరణ్, మాధవి, గ్రామ సర్పంచ్ వాకదాని కన్నయ్య, యాదవ సంఘం మండల అధ్యక్షులు ధనియాకుల వీరస్వామి యాదవ్ చేతుల మీదుగా లబ్దిదారులు 18మందికి 2వ విడత గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అద్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..... గొల్ల కురుమల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని కుల వృత్తులు చేసుకుంటామంటూ ముందుకు వచ్చే వారికి చేయూతనివ్వడం ప్రభుత్వ ధర్మమని తెలంగాణ రాష్ట్రంలో కురుమ, యాదవుల సంక్షేమం కోసం ప్రవేవపెట్టిన ఉచిత గొర్రెల పంపిణీ పథకాన్ని దేశమంతటా అమలు చేసేందుకు సీఎం కేసీఆర్ ఆలోచిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నానబాల కిరన్‌బాబు, భారత రాష్ట్ర సమితి గ్రామ శాఖ అధ్యక్షులు మోరం పాపారావు, వార్డు మెంబర్ మార్తి వీరయ్య, వాకదాని చెన్నయ్య, వెలటూరి గురవయ్య, కుటుంబరావు, బాబు తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### ఆనందోత్సహంతో ఉట్టికొట్టిన యువకులు







**కామేపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:**
కామేపల్లిలోని సద్గురు మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం భక్తి శ్రద్దలతో అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకుని రాధాకృష్ణులకు ప్రత్యేక పూజ, అభిషేకాలు చేశారు. అనంతరం రుక్మిణీ సమేత రాధాకృష్ణ స్వామికి కళ్యాణం నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను ఈ సందర్భంగా తుంగతుర్తి సాయి రామకృష్ణ వివరిస్తూ కళ్యాణి ఘట్టంను నిర్వహించారు. ఉట్టికొట్టే కార్యక్రమాన్ని యువకులు ఆనందోత్సహంతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అవధూతేంద్ర భక్త మండలి అధ్యక్షులు గొట్టపర్తి శివాజి, రాఘవేంద్రరావు దంపతులు కళ్యాణాన్ని నిర్వహించగా నర్సింహా శర్మ, కోటగిరి రాము, రఘు, ఆంగోత్ రమేష్, కేసాగాని నాగయ్య, శ్రీను, గణేష్, మేకల నాగేష్, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక బోనాలు

**దేవరకొండ,7సెప్టెంబర్,ప్రభాతవార్త:**
తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక బోనాల పండుగ అని దేవరకొండ శాసన సభ్యులు , బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని 2వ వార్డులో బోనాల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతలను తమ ఇంటి ఆడపడుచుగా భావించి పూజించే విశిష్ట సాంప్రదాయం కేవలం తెలంగాణకే సొంతమన్నారు. అమ్మవార్లు తమ ఇంటికి వస్తారని ప్రజలు విశ్వసిస్తారని అన్నారు. అభివృధినద వ్యాపారంలో దేవరకొండ దూసుకుపోతుందని వెల్లడించారు. ప్రజలు ఆయురారోగ్యాలతో ,అష్టైశ్వర్యాలతో ,పాడి పంటలతో తులతూగేలా దీవించాలని వేడుకున్నట్లు తెలిపారు.




## కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:**
రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు వెల్లడించారు. ఏఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో పాదయాత్ర ముగిసి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా గురువారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఆనందోత్సవాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌ను టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు కట్ చేసి అందరికి పంచారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో పాదయాత్ర కాంగ్రెస్ శ్రేణులలో నూతన ఉత్సాహంను కల్గించిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు రేగూరి హనుమంతరావు, జిల్లపల్లి నాగేశ్వరరావు, పగిడిమర్రి అజయ్, యడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ స్థానాలలో బిజెపి టికెట్ కొరకు జాలే శ్రీనుయాదవ్ దరఖాస్తు



**కామేపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీనుయాదవ్ జనరల్ స్థానాలలో బిజెపి టికెట్ కేటాయించాలని గురువారం దరఖాస్తు సమర్పించారు. పాలేరు, ఖమ్మం, కొత్తగూడెం స్థానాలలో ఒక స్థానానికి టికెట్ కేటాయించాలని కోరుతూ దరఖాస్తు పార్టీ పెద్దలకు సమర్పించారు. ఇంజనీరింగ్ వరకు చదివి సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొనే శ్రీనుయాదవ్ చిన్న వయస్సులో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు వచ్చిన వదిలేసి ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయ అవకాశాలపై దృష్టి సారించాడు. భాజపా కార్యకర్త స్థాయి నుంచి జిల్లా కార్యవర్గ సభ్యులుగా పనిచేస్తూ చురుకైన నాయకుడుగా జాతీయస్థాయి, రాష్ట్ర స్థాయి నేతల వద్ద గుర్తింపును పొందారు. రానున్న ఎన్నికల్లో బరిలో నిలిచేందుకు సన్నహాలు చేస్తున్నారు. తనకు అవకాశం ఇవ్వాలని భాజపానేతలను పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నారు.

## పేద ప్రజలకు అండగా ప్రభుత్వం

**దేవరకొండ,7సెప్టెంబర్,ప్రభాతవార్త:**
పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పిఏ పల్లి మండలానికి చెందిన 57మందికి రూ.57లక్షలు, చందంపేట మండలానికి చెందిన 5గురికి రూ.5లక్షల రూపాయల చెక్కులను, చీరలను ఎమ్మెల్యే పంపిణి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శంఅని ,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయన్నారు.

# మనోహరంగా శ్రీమద్భాగవత అష్టమ సప్తాహమహోత్సవాలు

## నేత్రానందపర్వంగా శ్రీకృష్ణవతారోత్సవము, ఉంజల్ సేవ



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రావణమాసం సందర్భంగా గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శ్రీమద్భాగవత సప్తాహము మహోత్సవాలు జరుగుతున్నాయి. ఈ నెల 4 తేదీ నుండి 11వ తేదీ వరకు జరిగే ఈ అష్టమ శ్రీమద్భాగవత సప్తాహము మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా అర్చకస్వాములు గురువారం చిత్రకూట మండలంలో ముందుగా ఉదయం 6 గంటల నుండి 7.30వరకు ఆరాధన, సేవాకాలం, శాత్తుమొరై శాస్త్రోక్తంగా నిర్వహించారు. అదేవిధంగా 7.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు గోపూజ, ఛతుఃస్థానార్చన, దశమస్కంధ హోమము, 5వ స్కంధము 24వ అధ్యాయం నుండి 7వ స్కంధము పూర్తి పారాయణను ఉపన్యాసకులు శ్రీసీతారామ చంద్రస్వామి వారి ఆస్థాన స్థానాచార్యులు కే.ఈ.స్థలశాయి వివరింపజేశారు. అనంతరం నిత్యపూర్ణాహుతి, తీర్థ - ప్రసాద వినియోగం నిర్వహించారు. సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీమద్భాగవత ప్రవచనము మంగళాశాసనము కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఆలయంలో ప్రభుత్వ సేవ, రాత్రి 8 గంటల నుండి 9 గంటల వరకు శ్రీకృష్ణవతారోత్సవము, ఉంజల్ సేవ కార్యక్రమాలను నిర్వహించారు. ఉంజల్ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శ్రీసీతారామలక్ష్మణమూర్తులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉయ్యాలలో ఆశీను లను చేసి లాలలు, జోలలను అర్చకస్వాములు పాడారు. ఈ తంతును వీక్షించిన భక్తులు కన్నులనిండా రామయ్యను నింపుకుని భక్తిభావంతో పులకరించిపోయారు. అనంతరం రాత్రి 9 గంటల నుండి 10 గంటల వరకు నివేదన, శాత్తుమొరై, తీర్థ ప్రసాద వినియోగం చేశారు.



## కమనీయం .. రమణీయం.. రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సా గింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## మణుగూరు ఏరియాలో పర్యటించిన రైల్వే ప్రిన్సిపల్ ఈడీ టీటీ(ఎం) రాజేష్ పథక్

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్07॥ సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో రైల్వే ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టీటీ(ఎం) రాజేష్ పథక్ గురువారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలు పీకేఓసీ-4, కేసీహెచ్‌పీలను సందర్శించి రైల్వేవేగన్ కోల్ ట్రాన్స్‌పోర్టు, కోల్ బెల్ట్‌సిస్టమ్ బంకర్‌లో కోల్ పడడం, కోల్ సరఫరా వట్టి ప్రక్రియలను పరిశీలించారు. అనంతరం కోల్ నాణ్యతకు పాటిస్తున్న పద్ధతులు, బీటీపీఎస్ రైల్వే లైన్ నిర్మాణ పనుల ప్రగతిపై చర్చించారు. తొలుత పీకేఓసీ వద్ద మొక్కలు నాటారు, ఈ కార్యక్రమంలో సింగరేణి ఈడీ(కోల్ మేనేజ్‌మెంట్) డాక్టర్ జే.ఆల్విన్, రైల్వే అధికారులు సుదర్శన్‌రెడ్డి, సురేష్, ఏరియా జీఎం దుర్గం రామచందర్, వధన్‌నాయక్, శ్రీనివాస్, నిరంజన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పినపాక ఏజెన్సీలో రోడ్ల అభివృద్ధికి రూ.41.28 కోట్ల నిధులు మంజూరు

**- ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్07॥ పినపాక నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.41.28 కోట్ల నిధులు మంజూరు చేసిందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుల్లో విలేకర్లతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు, ఇప్పటికే పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి అన్నిరకాల అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు, ఇప్పుడు గతంలో ఎవరూ చేయని విధంగా అభివృద్ధి జరుగుతుం దన్నారు. పినపాక నియోజకవర్గానికి కోట్లాది రూపాయాలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్చాలి

**-11 నుండి రాష్ట్ర వ్యాప్త సమ్మెలో మినీ అంగన్‌వాడీ టీచర్‌లు**




దుమ్ముగూడెం, ప్రభాతవార్త :: ఎటువంటి షరతులు లేకుండా మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా మార్చాలని తద్వారా ఆ కేంద్రాల్లో ఆయాలను నియమించాలని మినీ అంగన్‌వాడీ టీచర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మినీ అంగన్‌వాడీ టీచర్‌ల సమావేశం ములకపాడు గ్రామంలో మినీఅంగన్‌వాడీ టీచర్‌ల జనరల్ బాడీ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా మినీ అంగన్‌వాడీ టీచర్‌లు మాట్లాడుతూ .. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా మార్పు చేస్తున్నట్లు ప్రకటించినా ఇంత వరకు జీవో విడుదల చేయలేదని, మినీ అంగన్‌వాడీ కేంద్రాల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా మార్పులు చేస్తూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయాలను నియమించాలని రిటైర్డ్ బెనిఫిట్స్ రూ.10లక్షలకు పెంచాలని, మెయిన్ అంగన్‌వాడీ టీచర్‌లతో సమానంగా వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మినీ అంగన్‌వాడీ టీచర్‌లు ఈ నెల 11 నుండి రాష్ట్ర వ్యాప్త సమ్మెకు దిగుతున్నట్లు వారు తెలిపారు. సమ్మెను విజయవంత ంచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కమలాదేవి, కృష్ణవేణి, సావిత్రి, సుశీల, రాణి, సరిత, జోష్న, ఆదిలక్ష్మి, తిరుపతమ్మ, సమ్మక్క, చర్ల, దుమ్ముగూడెం ప్రాజెక్టుకు సంబంధించిన మినీ అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీకాశీగంగాభవాని అమ్మవారి జాతర

**అఖండ దీపంతో ఘనంగా ఊరేగింపు కార్యక్రమం**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :: దుమ్ముగూడెం గ్రామంలో పవిత్ర గోదావరి నది తీరాన తరతరాలుగా వెలసి ఉన్న శ్రీకాశీగంగా భవాని అమ్మవారి జాతర మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం దేవాలయంలో అమ్మవారికి పాలతో అభిషేకములు, నూతన పట్టువస్త్రములతో అలంకరణ, కుంకుమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు కాశీగంగా భవాని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం విచిత్రవేషధారణలతో డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో అఖండ దీపంతో పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో అనేకమంది భక్తులు, మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారికి భక్తులు తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. సాయంత్రం గోదావరి నదిలో అమ్మవారికి తెప్పోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కరుకు నర్సింహారావు, గౌరవ అధ్యక్షులు మొసలి రాంబాబు, పలువురు గంగపుత్ర సంఘ సభ్యులు, దుమ్ముగూడెం గ్రామపెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ లోక్ ఆదాలత్‌లో 43 కేసులు పరిష్కారం

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్07॥ మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణంలో జా తీయలోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రీలోక్ ఆదాలత్‌లో 43



కేసులు పరిష్కారమయ్యాయి. ఇందులో మణుగూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో 4 కేసులు, అశ్వాపురం పోలీస్‌స్టేషన్‌కు చెందిన 7 కేసులు, ఏడూళ్ల బయ్యారంకు సంబంధించినవి 3 కేసులతో పాటు 29 డ్రంకన్‌అండ్‌డ్రైవ్, పెట్టీ కేసులు ఉన్నాయి. ఈ నెల 9న నిర్వహించే జాతీయలోక్ ఆదాలత్ నిర్వహిస్తున్నట్లు మేజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షులు మేదరమెట్ల శ్రీనివాసరావు, ఏసీహెచ్ సరస్వతి, సర్వేశ్వరరావు, కూర్మ విజయరావు, జాడి చొక్కయ్య,వాసవీ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.